24 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 230 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## సత్నాల ప్రాజెక్టులో నిర్వహించిన రూ.3 లక్షల విలువైన రొయ్య పిల్లల (రొయ్య సీడ్) విడుదల

కార్యక్రమంలో పాల్గొన్న అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సత్నాల ప్రాజెక్టులో నిర్వహించిన రూ.3 లక్షల విలువైన రొయ్య పిల్లల (రొయ్య సీడ్) విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ

# వ్యవసాయం ఓ విజ్ఞానం

### జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్
### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
### సూర్యాపేటలో పలు కర్యాక్రమాలకు హాజరు






**సూర్యాపేట,జనవరి23 వెలుతురు:**
'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ



## ప్రజా గొంతుకగా వెలుతురు దినపత్రిక

### - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
ప్రజల గొంతుకగా వెలుతురు దినపత్రిక నిలుస్తోందని సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతుందని, పత్రికారంగంలో తక్కువ సమయంలో ప్రత్యేక గుర్తింపు దక్కించుకుందని కొనియాడారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలుతురు దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్‌ను శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దమ్మున్న, నిష్పక్షపాత వార్తలు రాయడమేగాక ప్రజా సమస్యలను వెలికి తీస్తోందన్నారు. డిజిటల్ ఫ్లాట్‌ఫాంలలో క్షణాల్లో వార్తలను ప్రజలకు చేరవేయడంలో ఎప్పుడూ ముందుంటోందని, పత్రికారంగంలో తక్కువ సమయంలో ప్రత్యేక గుర్తింపు దక్కించుకుందని కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని, పాఠకులకు ఇంకా దగ్గర కావాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమాన్యానికి, రిపోర్టర్లు, సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్ మాట్లాడుతూ సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, విశ్వసనీయ సమాచారాన్ని ప్రజలకు అందించాలనే సంకల్పంతో ప్రారంభమైన వెలుతురు దినపత్రిక ప్రభుత్వానికి ప్రతిపక్షంగా, ప్రజాపక్షంగా వ్యవహరించడమే మా లక్షణమని అన్నారు. జర్నలిజం విలువలకు కట్టుబడి, ఖచ్చితత్వం, విశ్వసనీయతతో కూడిన వార్తలను ఎప్పటికప్పుడు అందించటం, రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూనే ప్రజల పక్షంగా ఉంటామని తెలిపారు.

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల,
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

**న్యూఢిల్లీ,జనవరి23 వెలుతురు:**
ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర



## నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

### ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జనవరి23 వెలుతురు:**
స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా

### లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

### లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్



**హైదరాబాద్,జనవరి23( వెలుతురు):**
లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు

## కాంట్రాక్టు క్యారేజ్ బస్సుల యజమానులకు, డ్రైవర్లకు రహదారి భద్రత నియమాల గురించి అవగాహన

- పి. రవీంద్రకుమార్ గౌడ్ ఉపరవాణా కమిషనర్ ఆదిలాబాద్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
రహదారి భద్రతా మాసోత్సవాలలో శుక్రవారం రోజున ఆదిలాబాద్ జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు క్యారేజ్ బస్సుల యజమానులకు, డ్రైవర్లకు రహదారి భద్రత నియమాల గురించి అవగాహన కలపించడం జరిగింది. వాహనాల ఫిట్‌నెస్, బీమా, పర్మిట్, పన్నులు చెల్లుబాటు లో ఉండేలా చూడాలి డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండేలా నిర్ధారించాలి. డ్రైవర్లకు విశ్రాంతి సమయం కల్పించాలి, అధిక డ్యూటీ వేయరాదు వాహనాల్లో అగ్నిమాపక యంత్రాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ సక్రమంగా ఉండాలి ఓవర్‌లోడింగ్, అధిక వేగం వంటి ప్రమాదకర అలవాట్లను నిరోధించాలి వేగ పరిమితులు తప్పనిసరిగా పాటించాలి మద్యం సేవించి వాహనం నడపరాదు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదు లేన్ డిసిప్లిన్, సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్‌లకు గౌరవం ఇవ్వాలి అలసటగా ఉన్నప్పుడు డ్రైవ్ చేయకుండా విశ్రాంతి తీసుకోవాలి ,



ప్రయాణికుల భద్రతే ప్రథమ లక్ష్యం అనే భావన కలిగి ఉండాలి "నియమాలు పాటిస్తే ప్రయాణం సురక్షితం, బాధ్యతతో నడిపితే ప్రాణాలు రక్షితం."ఈ కార్యక్రమంలో పి. రవీంద్రకుమార్ ఉపరవాణా కమిషనర్, ఆదిలాబాద్,శ్రీనివాస్ , ప్రదీప్, రవీందర్ ఎంవీఐ లు ఫహీమా,రవీందర్, హరీందర్,విజయ్,రంజిత్, శ్వేత, నిహారిక ఎఎంవీఐ లు వరలక్ష్మి ఎఓ ఆదిలాబాద్ జిల్లా కాంట్రాక్టు క్యారేజ్ బస్సుల యజమానుల సంఘం అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.



## వెలుతురు క్యాలెండర్ ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
వెలుతురు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వెలుతురు పత్రిక ప్రజల మన్నలను పొందిందని, నిజం నిర్భయంగా రాసే పత్రికని కొనియాడరు. వెలుతురు పత్రిక ఒక కొత్త ఒరవడితో ప్రజల ముందుకొచ్చి అనతి కాలంలోనే అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకొని ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందుంచి కొత్త ట్రెండును సృష్టించిందని, పత్రిక భవిష్యత్తులో మరింత మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్, జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

- చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్
- ముడుపులు దండుకునేందుకు విచారణ పేరుతో సాగదీతలు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి
- పోలీసులే విచారణ సందర్భంగా నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?
- మా కార్యకర్తలను కొట్టి హింసించి అడుగడుగునా వేధించిన దృశ్యాలు ఇంకా నా కళ్లముందే కన్పిస్తున్నాయి
- నాడు కేటీఆర్ చేసిన అరాచకాలు గుర్తుకొస్తే మా రక్తం మరుగుతోంది
- మేం అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ కుటుంబానికి గుణపాఠం చెప్పే వాళ్లం
- రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు, చేవ చచ్చిపోయింది
- అధికారంలో ఉంటూ కోట్లు దండుకోవడంపైనా కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు
- కనీసం సిట్ అధికారులకైనా స్వేచ్ఛనివ్వండి
- వాళ్లపై జులుం ప్రదర్శిస్తే విచారణ నుండి తప్పుకునే ప్రమాదముంది
- బీజేపీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తప్పవు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు
- కేటీఆర్ అరాచకాలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి

# కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేనేలేదు



**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**
ఫోన్ ట్యాపింగ్ తోపాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనేలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం రోజున కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు కేటీఆర్ అరాచకాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే... ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి అది అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు. నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా? సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పిన. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారు. బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు

## సత్నాల ప్రాజెక్టులో నిర్వహించిన రూ.3 లక్షల విలువైన రొయ్య పిల్లల (రొయ్య సీడ్) విడుదల

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్య రంగం యువతకు ఉపాధి కల్పనకు మంచి అవకాశాలు ఉన్న రంగమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పరిమితంగా ఉన్నాయని, ఇలాంటి మత్స్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తే గ్రామీణ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల మత్స్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన కేజ్ వీల్ (ఝుస్త్రవ ఔష్ట్రవవశ్రీ) సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ, ఈ సాంకేతికతను సథనాల, మట్టేదివాగు, పెండల్వాడ చెరువుల్లో అమలు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీని ద్వారా చేపల ఉత్పత్తి పెరిగి, స్థానిక మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా, పెండల్వాడ చెరువు అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం నుండి నిధుల మంజూరు కోసం తాను సీరియస్‌గా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైన నిధులు సాధించి చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు, మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో తనవంతు బాధ్యతగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రాజెక్టులలో రొయ్య పిల్లల విడుదల కార్యక్రమాలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సకాలంలో చేపట్టాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాలు ఆలస్యం అయితే మత్స్యకారుల జీవనాధారంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్య రంగ అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం ఈ తరహా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే గారు సూచించారు. సంతోష్ సుభాష్ పోతురాజు రమేష్. గంభీర్ స్వామి గోపతి ప్రమోద్ రవి. రమేష్. తదితరులు పాల్గొన్నారు

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా

గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం


పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ. 80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

## నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీప సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట**



**జనగామ,జనవరి23 వెలుతురు:**
జనగామలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో ఇరు పార్టీల శ్రేణులు పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నేతలు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. పల్లా గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. రెండు పార్టీల శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు.ఇరువర్గాల మధ్య వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర తోపులాట చేసుకుంది. ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.

# కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేనేలేదు

జరిగాయి. రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారు. బెదిరించి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి? రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్ష్యాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్ లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఇంత దారుణానికి దొంగలను పిలిచి 'మీ ఫోన్ ట్యాప్ చేశారా?'అని విచారణకు పిలవడం ఏంది? అసలు కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైం పాస్ విచారణ చేస్తున్నారు. సిట్ అధికారులు మంచి అధికారులు. వాళ్లకు స్వేచ్ఛనిచ్చి విచారణ జరిగేలా చూడాలి. అట్లా కాకుండా ప్రభుత్వ వ్యవహారశైలికి విసిగిపోయి సిట్ నుండి తప్పుకునే ప్రమాదముంది. నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారు. అంతెందుకు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయనే చెప్పారు కదా? సీఎం స్థాయి వ్యక్తి ఆధారాల్లేకుండా మాట్లాడరు కదా? అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు? ఇదంతా డ్రామా. విచారణకు పిలిచినప్పుడల్లా ఏఐసీసీకి ఎక్కువ ముడుపులు అందుతున్నాయోమో. ఏఐసీసీకి, ఫాంహౌజ్ కు మధ్య పూర్తి డీల్ కుదరకపోవడంతోనే విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే చర్యలు తీసుకోకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంది? వాళ్లు ఎవరికి చెప్పుకోవాలి? ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించండి. తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయండి. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడతది. లోపాయికారీ ఒప్పందాలతో డ్రామాలు చేస్తే నమ్మేంతటి పిచ్చోళ్లు ఎవరూ లేరు. మళ్లీ చెబుతున్నా...కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఇయాళ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ దొంగ. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేయించింది కేటీఆరే. ఆ దొంగే నీతులు చెబితే నమ్మే పరిస్థితుల్లో నేను లేను. మంది కొంపలు ముంచి వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడతారా? కేటీఆర్ చేసిన అరాచకాలు ఇంకా మా కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అక్రుత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. ఈ ముఖ్యమంత్రికి దమ్ము లేదు. చేతగాదు, కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే ఆలోచనే లేదు. కాంప్రమైజ్ పాలిటిక్స్ మాత్రమే చేస్తున్నరు. అసలు రేవంత్ రెడ్డికి పౌరుషమే లేదు. డ్రోన్ ఎగరేశారని అరెస్ట్ చేసి బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా... వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే.. ఆయనకు చేతగావడం లేదు. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన దృశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం. ఫోన్ ట్యాపింగ్ చేసి దేశ భద్రత కోసమేనని చెప్పడానికి సిగ్గు లేదా? మావోయిస్టు జాబితాలో రేవంత్ రెడ్డితోపాటు నా పేరు, జడ్జీల పేర్లు పెట్టారు. మీ అక్రమ దందా కోసం సినిమా నటులను, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు పెడతారా? దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఫోన్ ట్యాపింగ్ పేరుతో జడ్జీల పోన్లను కూడా ట్యాప్ చేసి ఇంకా సిగ్గు లేకుండా దేశ భద్రత అని తప్పించుకోవాలని చూస్తున్నారా? కేటీఆర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ను వాంగ్మూలం గా భావించి పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము రేవంత్ రెడ్డి సర్కార్ కు లేదు. సాక్షాత్తు సీఎంను పట్టుకుని ఎడమ చేతి చెప్పుతో కొట్టాలని ఉందని అంటున్నా కాంగ్రెసోళ్లకు పౌరుషం లేదు. అధికారం ఉంది కదా..అని కోట్లు దండుకోవడంపై దృష్టి పెట్టారు. ఫోన్ ట్యాపింగ్ సహా కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాకు చేతగాదని, అసమర్థులమని, చేవ చచ్చినోళ్లమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

- ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి
- చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి
- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
- బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు



**అమరావతి,జనవరి23 వెలుతురు:**
రుణాల రీషెడ్యూల్‌తో రూ. 1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి పోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ. 49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరాగానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు రూ. 1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు. ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్టిక్ట్ర ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు.అంతేకాకుండా.. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల లింకేజీ, కేంద్ర పథకాలు, స్టార్టప్‌లకు బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ


**దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు**



**హైదరాబాద్,జనవరి23 వెలుతురు:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ ముగిసింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి దాదాపు 7 గంటల పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్లు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి కేటీఆర్‌పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. అలాగే ఈ కేసులో నిందితుడు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, కేటీఆర్‌ను కలిపి గంట పాటు విచారణ చేసినట్లు సమాచారం. సిట్ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు, కేటీఆర్ విచారణ ముగియడంతో తదుపరి వంతు కేసీఆర్‌దేనని రాజకీయవరగాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు 22 సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జూబ్లీహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి అధికారులు నోటీసులు అందజేశారు.

## జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ,
- గెజిట్ విడుదల చేసిన సర్కార్



**న్యూఢిల్లీ,జనవరి23 వెలుతురు:**
దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

- 2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ



**న్యూఢిల్లీ,జనవరి23( వెలుతురు):**
సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

# తెలంగాణ తనాన్ని కాపాడుకుందాం..

- టియుడబ్లుజె అధ్యక్షుడు అల్లం నారాయణ
- టీజెఎఫ్ స్ఫూర్తితో నాటి ఉద్యమ పోరాటానికి సిద్ధపడుదాం...
- తెలంగాణ జర్నలిస్టులకు, అల్లం నారాయణ పిలుపు..
- తెలంగాణ మనది, హైదరాబాద్ మనది, చైతన్యం తో ఉందాం
- హైదరాబాద్ ను యూటీ చేసే కుట్రలను తిప్పికొడుదాం..
- నాటి టీజెఎఫ్ ఉద్యమ స్ఫూర్తి నీ ప్రదర్శిద్ధాం: అల్లం
- తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం, తెలంగాణ గడ్డమీద ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం - అల్లం
- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు ఇక్కడ ఏం పని?
- ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ



**కుత్బుల్లాపూర్, జనవరి జనవరి 23:**
తెలంగాణ తనాన్ని కాపాడుకుంటామని, పదేళ్ల కిందట పోరాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (TUWJ) అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ పిలుపునిచ్చారు.దసంఘం నియోజకవర్గ నూతన కమిటీ ఆవిర్భావ సందర్భంగా..శుక్రవారం కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా.. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ ను యూటీ చేసే కుట్రలను తిప్పికొడదాం అన్నారు. నాటి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (TJF) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వారిమాటల్లోనే.. " ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో యేం పని? చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ? తెలంగాణ కు తనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయి, మాపై మీ ఆధిపత్యాన్ని రుద్దడమేమిటి? మేమేమైనా లేనోళ్లమా? లేకిడోళ్ళమా ?"అని మండి పడ్డారు. తెలంగాణ జర్నలిస్టులము తెలంగాణను ఎనుకకు పోనియం. చంద్రబాబు తో మాకేంపని ? ఆంధ్రా సినిమా హీరోలతో తెలంగాణ కు ఏం పని? పదేండ్లు గడిసిపోయాయి. ఇంకా ఇక్కడ మీకెంపని? అని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు.

### తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తం

**- చంటి క్రాంతి కిరణ్.**

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టు ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు. "తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి." అని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు.

### తెలంగాణ జర్నలిస్టుల ప్రయోజనాలకోసం సంఘం పాటుపడుతుంది

**- TUWJ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్.**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి సాధించుకున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం TUWJ కృషి కొనసాగుతూనే ఉంటుందని, దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకొని, అక్రెడిషన్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించుకుని తెలంగాణ జర్నలిస్టుల హక్కులకోసం పోరాడుతున్న ఏకైక సంఘం అల్లం నారాయణ అధ్యక్షుడుగా వున్న ౹ఖఔజీ నేనని స్పష్టం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమాల్లో తెలంగాణ జర్నలిస్టులది కీలక భూమిక అని ౹ఖఔజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేశ్ హజారి అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదం తో, ఉద్యమ శక్తులను సమన్వయ పరిచి వారిని ఒక్కతాటి మీదికి తెచ్చి, రాష్ట్రాన్ని సాధించి తిరిగి పదేండ్ల స్వయం పాలనలో ప్రగతి పథంలో పునర్నిర్మాణం చేసుకోవడంలో తెలంగాణ జర్నలిస్టులది స్ఫూర్తివంతమైన పాత్ర అని హజారి అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో, మన అస్థిత్వాన్ని ఆగం చేసే నాటి ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు దాపురించాయని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ స్వయంపాలనను దెబ్బతినకుండా చూసుకోవలసిన సందర్భంలో చైతన్యాన్ని ప్రదర్శించాలని హజారి పిలుపునిచ్చారు.

### జర్నలిస్టుల సొంత ఇంటి కల సాకారానికి కృషి


**- కొలను హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టులకు సొంత ఇంటి కల సాకారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు ఇందిరమ్మ పథకం కింద నిధులు మంజూరు చేసి ఇళ్లను నిర్మిస్తామన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తామని వారు ప్రకటించారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలించేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గానికి రాష్ట్ర కమిటీ నేతలు అభినందనలు తెలిపారు. వారిని శాలువాలు మూమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి యోగానందం, టెంజు అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణకుమార్, సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, తిరుపతి నాయక్, రంగు వెంకటేష్ గౌడ్,శివాజీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలిపాక వెంకట్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,కోశాధికారి బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా
- కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
- మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జనవరి23 వెలుతురు:**
సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణం

- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయి
- బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడం దారుణం
- సిట్ విచారణాధికారం సజ్జనార్‌కు లేదు
- బిఆర్ఎస్ నేత, మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జనవరి23 వెలుతురు:**
తెలంగాణ ప్రజల భద్రతతో పోలీసు అధికారులు ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తమ పోస్టింగ్‌ల కోసం పోలీసులు వికృత క్రీడలో భాగస్వాముల య్యారని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్‌కు సంబంధం లేని శాఖల గురించి పోలీసులు విచారణకు పిలిచారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. ట్యాపింగ్‌కు సిట్ వేయడమే చట్ట వ్యతిరేకమని అన్నారు. కానీ 380 సాక్షులను విచారించారని మండిపడ్డారు. కానిస్టేబుళ్లు, హోంగార్డులను బలవంతంగా విచారించినట్లు తెలిసిందని అన్నారు. వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ వేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పోలీసులకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఆ విషయం డీజీపీ, సీపీ సజ్జనార్‌కు కూడా తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రక్రియ గోప్యంగా జరుగుతుందని తెలిపారు. హోంమంత్రి, సీనియర్ ఐపీఎస్‌లకు కూడా ఎస్ఐబీ ఎక్కడ ఉంటుందో తెలియదని అన్నారు. ఫలానా విధంగా సమాచారం సేకరించినట్లు ప్రధాని, ముఖ్యమంత్రికి కూడా చెప్పరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు సజ్జనార్ విచారణ ఎదుర్కొంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆ



రోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని కేసులు పెట్టారని అన్నారు. ఇప్పుడు అదే సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చేస్తా అంటున్నాడని అన్నారు. రాజకీయ నాయకులను వేధించడానికి ఏర్పాటు చేసిన సిట్‌కు సజ్జనార్ చీఫ్‌గా ఉన్నాడని తెలిపారు. సజ్జనార్ సిట్‌ను లీడ్ చేసి, ట్యాపింగ్ వ్యవహారాన్ని విచారించే నైతిక అర్హత లేదన్నారు. రూ.50లక్షలతో దొరికినప్పుడు సీఐడీ డీసీపీగా కూడా సజ్జనార్ ఉన్నారని.. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఉన్నాడన్నారు. ఆనాడు సజ్జనార్, ఇంకా కొంతమంది అధికారులు తమ ఫోన్లు ట్యాప్ చేశారని ఏపీలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఏ అర్హతతో ట్యాపింగ్ విచారణ చేస్తున్నారో చెప్పాలని సజ్జనార్‌ను డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్‌రావుపై పెట్టిన కేసు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. అయినప్పటికీ ఆయన్ను సిట్ విచారణకు పిలిచిందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు. మరి ఈ రోజు ఇదే ముఖ్యమంత్రి బీఆర్ఎస్ నేతలపై ట్యాపింగ్ మీద కేసులు పెడుతున్నాడని విమర్శించారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయి. కానీ దీని మీద ఏ రాష్ట్రంలో కూడా చర్చ జరగడం లేదని దేశ భద్రత రీత్యా ఫోన్ ట్యాపింగ్ నేరం కాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కేటీఆర్‌ను ఏమీ చేయలేరన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.ఫోన్ ట్యాపింగ్ అత్యంత గోప్యంగా జరగాల్సిన విషయమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కానీ దాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బజారున పడేసిందని మండిపడ్డారు. తెలంగాణలోని సంపదను పక్క రాష్ట్రాలు దోచుకుంటున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నేతల దోపిడీని, అవినీతిని బీఆర్ఎస్ అడ్డుకుంటుందని అన్నారు. తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వీరోచిత పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని తెలిపారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు పెడుతుందని అన్నారు. ఫార్ములా ఈ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు పెట్టారని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు కేసులతో వేధిస్తున్నారని తెలిపారు. కేటీఆర్‌కు సంబంధం లేని కేసులో విచారణకు పిలిచారని అన్నారు. కేటీఆర్‌ను విచారణకు పిలవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# సంపాదకీయం..

# మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి !



మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే....అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు.

అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయటపడటం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి.ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళ్లు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్ను హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పోరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటాంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

## సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం

**- శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్**



**తిరుపతి,జనవరి23( వెలుతురు):**

రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ÷ాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల తిరుపతిలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ గోష్టిలో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, సామాజిక మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్పై బిజెపి మౌనం వహించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 2023లో తాగునీటి అవసరాల కోసం జగన్ హయాంలో రూ.3285 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే ఇందులో రూ.1000 కోట్లు ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి రాయలసీమకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాజకీయ లబ్దికోసం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే ÷ాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఇందులో వైకాపా, సిపిఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

## వనజ గ్రామంలో విషాద ఘటన

**- ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య**

**పార్వతీపురం,జనవరి23( వెలుతురు):**



జయ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం కలకలం రేపింది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం మీనక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), వారి కుమార్తె ఆయోస (6), నాలుగు నెలల పసికందు మోష మృతి చెందారు. చిన్నారుల అమాయక ముఖాలు, తల్లిదండ్రుల నిర్జీవ దేహాలు ఒకే ఇంట్లో కనిపించడంతో అక్కడికి చేరుకున్నవారందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక, వ్యక్తిగత ఒత్తిళ్లు కారణమై ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వనజ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. పసి పిల్లల భవిష్యత్తు ఇలా ముగిసిపోవడం తట్టుకోలేకపోతున్నాం అంటూ గ్రామస్తులు కన్నీటితో వాపోయారు. పరస్పర సహకారం, మానవీయ సంభాషణలు లేకపోతే ఒంటరితనం ఎంతటి ఘోరాలకు దారి తీస్తుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తుంది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఈ ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం, సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మేడారంలో జనజాతర

**- భారీగా తరలి వస్తోన్న జనం**

**- ప్రత్యేక రైల్ళను నడపనున్న దక్షిణమధ్య రైల్వే**

**వరంగల్,జనవరి23( వెలుతురు):**



సమ్మకక్క సారలమ్మ జాతరకు మేడారం జనసంద్రంగా మారుతోంది. జాతర ప్రారంభానికి ముందు జనం తండోపతండాలుగా వస్తున్నారు. వాహనాల రద్దీ పెరిగింది. ఇప్పటికే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పుడు దక్షిణమధ్య రైల్వే కూడా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, కాజీపేటల వరకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు దక్షిణమధ్య రైల్వే మేడారం జాతర ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నడపనుంది. రాష్ట్రంలోని సికింద్రాబాద్, మంచిర్యాల్, సిరిపూర్కాగజ్నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల నుంచి మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వరంగల్, కాజీపేటల వరకు నడుస్తాయని దక్షిణమధ్య రైల్వే ముఖ్య పౌరసంబంధాల అధికారి ఎ.శ్రీధర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు నడిచే మేడారం జాతర ప్రత్యేక రైళ్లు పూర్తిగా అన్ రిజర్వుడ్ జనసాధారణ రైళ్లని జాతర వెళ్లే భక్తులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఇవి ఆయా మార్గాల్లోని అన్ని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. ఈనెల 28, 30, ఫిబ్రవరి 1 తేదీల్లో సికింద్రాబాద్ -మంచిర్యాల్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు కాజీపేట మీదుగా కాజీపేట మీదుగా నడుస్తాయి. సికింద్రాబాద్-మంచిర్యాల్ రైలు(07495) ఉదయం 5.45 గంటలకు సికిందరాబాద్లో బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 1.30 గంటలకు మంచిర్యాల్ చేరుకుంటుంది. తిరిగి అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మంచిర్యాల్-సికిందరాబాద్ రైలు (07496) మంచి ర్యాల్లో బయలుదేరి రాత్రి 8 గంటలకు కాజీపేటకు, రాత్రి 10.10 గంటలకు సికిందరాబాద్ చేరుకుంటుంది. నెల 29, 31 తేదీల్లో సికింద్రారాబాద్-సిరిపూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ మేడారం (07497/07498) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి, ఈ తేదీలలో మేడారం జాతర ప్రత్యేక రైళు సికింద్రాబాద్ నుంచి ఉదయం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 2 గంటలకు సిరిపూర్ కాగజ్నగర్ చేరుకుంటాయి. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు సిరిపూర్ కాగజ్నగర్లో బయలుదేరి రాత్రి 7.45 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటాయి. నిజామాబాద్-వరంగల్- నిజామాబాద్ మేడారం జాతర ప్రత్యేక రైళ్లు (07498/07499) ఈ నెల 28 నుంచి 31 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు నిజామాబాద్లో ఉదయం 7.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2.40 గంటలకు వరంగల్లో బయలుదేరి అదే రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్ చేరుకుంటాయి. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఖమ్మం-కాజీపేట- ఖమ్మం మేడారం ప్రత్యేక రైళ్లు (07503/07504) ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు కాజీపేట చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాజీపేటలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఖమ్మం చేరుకుంటాయి. ఆదిలాబాద్-కాజీపేట (07501)మేడారం జాతర ప్రత్యేక రైలు ఈ నెల 28న రాత్రి 11.30 గంటలకు ఆదిలాబాద్లో బయలుదేరి మరుసటి రోజు (29 తేదీ) ఉదయం 11.45 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే కాజిపేట- ఆదిలాబాద్ (07502)మేడారం ప్రత్యేక రైలు ఈ నెల 29వ తేది మధ్యాహ్నం 1.15 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు (30వ తేదీ) తెల్లవారు జామున 4 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుంది.

# తళుకులీనుతున్న మేడారం

**- నిర్తర విద్యుత్ సౌకర్యం ఏర్పాటు**

**- ప్రత్యేక ఫీడర్ ఏర్పటుతో పర్యవేక్షణ**

**ములుగు,జనవరి23( వెలుతురు):**



నిరంతర విద్యుత్ కాంతులతో మేడారం తళుకులీనుతోంది. ప్రత్యేక ఏర్పాట్లతో రెప్పపాటు విద్యుతు పోకుండా చర్యలు తీసుకున్నారు. మేడారం జాతరలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు రూ.5కోట్ల నిధులతో ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెల 28నుంచి మేడారం జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర పరసరాల్లో ఎటు చూసినా విద్యుత్ కాంతులు జిగేల్ అంటున్నాయి. జాతరను సక్సెస్ చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఐదు రోజులు నిర్విరామంగా విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సత్వరమే పునరుద్ధరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. జాతర పరిసరాల్లో ఎలాంటి అంతరాయలు లేకుండా ముందస్తుగా నివారించడంతోపాటు అనుకోకుండా అంతరాయం ఏర్పడితే సత్వరమే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు 50 బృందాలను సిద్ధం చేశారు. కాగా, కొత్తగా ఏర్పాటు చేసిన నార్లాపూర్ సబ్స్టేషన్ నుంచి పార్కింగ్ కేంద్రాలకు, పరిసర ప్రాంతాల్లోని దుకాణాలకు, గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు.జాతర పరిధిలో 193 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా, కొత్తగా నార్లాపూర్లో రూ.2.50 కోట్లతో 33/11కేవీ సబ్స్టేషన్ను నిర్మించారు. వీటి ని రన్ చేసేందుకు ఆపరేషన్, ప్రాజెక్టు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఇద్దరు సీజీఎంలు, ఏడుగురు డీఈలు, 20 మంది ఏడీఈ లు, 150మంది ఇంజనీర్లు, మెంటెనెన్స్ సిబ్బంది కలిపి 350 మంది వరకు విధుల్లో నిమగ్నం కాబోతున్నట్లు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం వెల్లడించింది. నాలుగు ట్రాన్స్ఫార్మర్లకు ఒక బృందం చొప్పున పర్యవేక్షించనుంది. 33 కేవీ లైన్స్ పర్యవేక్షణకు తాడ్వాయి, పస్రా, గోవిందరావుపేట, చెల్పూర్, ఏటూరునాగారం, కమలాపూర్, ములుగు సబ్స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఇవే ప్రాంతాల్లోని ఈహెచ్టీ సబ్స్టేషన్ల వద్ద విద్యుత్ సరఫరా పర్యవేక్షించేందుకు 20 మంది ఇంజనీర్లు, ఆపరేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పనుల కోసం సామగ్రిని తరలించేందు కు 30 వాహనాలను కేటాయించారు. విద్యుత్ వోల్టేజీ, ఫీడర్ లోడ్, అంతరాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కాడా ద్వారా పర్యవేక్షించనున్నారు. దీనికోసం ఇప్పటికే మేడారంలోని రెండు 33/11 కేవీ సబ్స్టేషన్లలో రియల్ టైం ఫీడర్ మేనేజింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, వ్యాపారులు విద్యుత్ వైర్లకు కొక్కిలు వేయకుండా మేడారం, సమ్మక్క, సారక్క సబ్స్టేషన్ల పరిధిలో 26 కిలోమీటర్ల మేర 11కేవీ లైన్స్, 15 కిలోమీటర్ల మేర 33కేవీ లైన్స్కు ఓపెన్ కండక్టర్ స్థానంలో కవర్డ్ కండక్టర్లు ఏర్పాటు చేశారు. ÷ద్యుత్ ప్రమాదాల నిరోధానికి ఎల్టీ లైన్ల మధ్య స్పేసర్స్ ఏర్పాటు చేశారు. మేడారం, నార్లాపూర్, కొత్తూర్లోని సబ్స్టేషన్లను పస్రా 132/33 కేవీ సబ్స్టేషన్కు అనుసంధానం చేశారు. ప్రత్యామ్నాయం కోసం ములుగు 132/33 కేవీ సబ్స్టేషన్, కమలాపూర్ ఈహెచ్టీ సబ్స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా పొందేలా ఏర్పాట్లు చేశారు.

## ఓసి ల డిల్లీ మహాధర్నా ఫిబ్రవరి 27 కు బదులు
# ఫిబ్రవరి 23 కు వాయిదా

**- పోలాడి రామారావు వెల్లడి**



**బషీర్ బాగ్ వెలుతురు 23 జనవరి :**
ఓసి ల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వచ్చే నెల ఫిబ్రవరి 27 న వేలాది మంది తో డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా ను కేంద్ర ప్రభుత్వ అధికారుల సూచన మేరకు అనివార్య కారణాల వల్ల ముందుగా నిర్ణయించిన ఫిబ్రవరి 27 న కాకుండా ఫిబ్రవరి 23 వ తేదీన నిర్వహిస్తున్నామని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు శుక్రవారం హిమాయత్ నగర్ లోని జేఏసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పోలాడి రామారావు వెల్లడించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పటిష్టంగా అమలుకు, ఓసి ల స్థితి గతుల అధ్యయనానికి చట్టబద్ధతగల ప్రత్యేక జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఈడబ్ల్యూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితిని 10 లక్షలకు పెంచాలని,50 శాతం దాటకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్ల తో ఫిబ్రవరి 23 న డిల్లి లో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయిలో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల ఓసి ఐకాస సంఘాలను కలుపుకొని ఐక్యంగా నిర్వహించ తలపెట్టిన ఓసి ల మహాధర్నా కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓసి సామాజిక వర్గీయులు పార్టీలకతీతంగా తరలి రావాలని పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

## (ఏ ఐ ఎస్ జి ఇ ఎఫ్) జాతీయ మహాసభలకు హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓల ప్రతినిధి బృందం హాజరైంది.

**- టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్**



**బషీర్ బాగ్ వెలుతురు 23 జనవరి:**
మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహిస్తున్న "ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్" (AISGEF) జాతీయ మహాసభలకు హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓల ప్రతినిధి బృందం హాజరైంది. టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ నాయకత్వంలో, జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, ఈ.ఎన్.టి (E.N.T) ఆస్పత్రి యూనిట్ అధ్యక్షులు తూముకుంట రాజు ఐ.టి.ఐ. టీ.ఓ (I.T.I. T.O) అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రతినిధులుగా ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగ సంఘాల నేతలతో వారు సంభాషించి, ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగుల సమస్యలు మరియు పరిష్కార మార్గాలపై చర్చించారు. ఇదే మహాసభల్లో పాల్గొన్న టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మరియు AISGEF వైస్-చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ గారిని ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. హైదరాబాద్ జిల్లాలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ గ్రీవెన్స్‌లను, పదోన్నతుల్లో జాప్యాన్ని మరియు ఇతర పరిపాలనాపరమైన ఇబ్బందులను జాతీయ మహాసభల వేదికగా చర్చించి, పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. జాతీయ స్థాయి నాయకుడిగా మరియు కేంద్ర సంఘం అధ్యక్షుడిగా హైదరాబాద్ ఉద్యోగుల పక్షాన నిలవాలని విక్రమ్ కుమార్ ను కోరారు.

## ట్యాంక్ బండ్ వద్ద ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద సుభాష్ చంద్రబోస్ జన్మదిన పురస్కరించుకొని పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహిళలు



**బషీర్బాగ్ వెలుతురు 23 జనవరి :**
ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళ అండ్ యూత్ ఫెడరేషన్ (AIVF) ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద శ్రీ విరాట్ విశ్వకర్మ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ సేన చారి నేషనల్ సెక్రటరీ & తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాసోజు శంకరమ్మ ప్రముఖ సినీ దర్శకురాలు శ్రీమతి మంజుల సూరోజు శ్రీమతి నామోజు నాగలక్ష్మి తెలంగాణ ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు ఆర్. అవంతి తెలంగాణ ఉమెన్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి స్వాతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాధ మాధవి నోమేశ్వరి రామంతాపూర్ వింగ్ మరియు అంబర్‌పేట విభాగానికి చెందిన మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి, సహకరించి, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## చిన్నగూడూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా జంపాల శోభ

**- నియామకం మహిళా ఉద్యమానికి కొత్త ఊపు**



**వెలుతురు చిన్నగూడూరు జనవరి 23:**
చిన్నగూడూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా జంపాల శోభను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించింది. మహిళా విభాగంలో చురుకైన కార్యకర్తగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకురాలిగా గుర్తింపు పొందిన శోభకు ఈ బాధ్యతలు అప్పగించడం పార్టీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా జంపాల శోభ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం, అవకాశాలే తనకు ఈ బాధ్యత వచ్చేలా చేశాయని అన్నారు. మహిళల హక్కులు, భద్రత, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై మండల స్థాయిలో బలమైన కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. గ్రామగ్రామాల్లో మహిళా కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని కిందిస్థాయి వరకు బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.దముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా పర్యవేక్షణ చేస్తామని, సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెస్తామని శోభ పేర్కొన్నారు. అవసరమైతే మహిళల కోసం ఉద్యమాలు, ధర్నాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జంపాల శోభ నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె నాయకత్వంలో మహిళా విభాగం మరింత శక్తివంతంగా మారుతుందని, కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు శోభకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంగ్లేయుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేసిన వారిలో సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యులు

**- ఆయన జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం**
**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
స్వాతంత్ర్య సమరయోధుడు యువతకు స్ఫూర్తిదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా ఆయన స్వాతంత్రం కోసం చేసినటువంటి త్యాగాన్ని మరువలేనిదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.జయంతే గాని వర్ధంతి తెలియని ఏకైక యోధుడు ఐసీఎస్ ఉద్యోగాన్ని వదులుకుని,శాంతియుత మార్గాలతో పాటు ఆయుధ పోరాటాన్ని నమ్మిన నేతాజీ, స్వామి వివేకానంద ప్రభావంతో ఆధ్యాత్మికత, దేశభక్తిని చాటుకున్నారు. "నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న ఆయన



పిలుపునిచ్చారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందూ ఫోర్స్ స్థాపించి బ్రిటిష్ గుండెల్లో రైలు పరిగెత్తేలా చేసిన మహనీయుడు అని కొనియాడారు.

## నేతాజీ జయంతి వేడుకల్లో ఘన నివాళులు

**- ఆశయ సాధనకు అంకితభావంతో పనిచేయాలని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పిలుపు**



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట్ జనతా నగర్‌లోని శ్రీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలు దేశభక్తి ఉత్సాహంలో సాగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య సమరంలో చూపిన త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నేతాజీ ఆశయాలు యువతలో జాతీయ చైతన్యాన్ని రగిలించేవని, ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడుచుకుంటూ సమాజం, దేశ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆత్మీయంగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు సాధకబాధకాలపై వివరంగా తెలుసుకున్నారు. సమాజ హితం, దేశాభివృద్ధి లక్ష్యాల సాధనలో అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దేశభక్తి భావాలను మరింత బలపరిచేలా, నేతాజీ ఆశయాలను గుర్తు చేసేలా సాగింది. స్థానిక యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు.

## "సేవే జీవితం తొలి లేడీ మేయర్ రాణి కుముదిని దేవి సేవాస్ఫూర్తి స్మరణ...

### "సమాజ సేవలో చిరస్థాయి ముద్ర రాణి కుముదిని దేవి జయంతి సందర్భంగా వైద్య, విద్యా సేవా కార్యక్రమాలు"



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
1960 దశాబ్దంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కు తొలి మహిళా మేయర్ గా సేవలందించిన, విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త రాణి కుముదిని దేవి జయంతిని పురస్కరించుకొని శివనంద రిహాబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్, కుముదిని దేవి స్కూల్ & కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లలో శుక్రవారం వివిధ స్మారక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగారాందేవ్ రావు హాస్పిటల్ లో రాణి కుముదిని దేవి చిత్రపటానికి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కమలాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఆమె చేసిన సేవలను స్మరించుకొని కొనియాడారు. అనంతరం శివనంద రిహాబిలిటేషన్ హోమ్‌లో లోని ఆమె విగ్రహాన్ని రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి హోమ్ సి ఏ ఓ డా. అనంత్ రెడ్డి లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా సమాజంలో వెలివేయబడిన కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆశాకిరణంగా నిలిచిన ఆమె, వారికి ఆశ్రయం కల్పించేందుకు శివనంద రిహాబిలిటేషన్ హోమ్ స్థాపించి, అపర ధన్వంతరిగా సేవలందించారని కొనియాడారు. అలాగే తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో రాందేవ్ రావు హాస్పిటల్ ను స్థాపించారని పేర్కొన్నారు. వడ్డేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచు, వనపర్తి సంస్థానానికి కోడలైన ఆమె జీవితం సేవా తపనకు ప్రతీకగా నిలిచిందన్నారు.త ఫిజియో రిహాబ్ సెంటర్ ప్రారంభం
జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన ఉచిత శివనంద ఫిజియో రిహాబ్ సెంటర్ ను ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. నర్సింగ్ విద్యార్థులకు లాంప్ లైటింగ్ రాణి కుముదిని దేవి స్కూల్ & కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో కొత్తగా చేరిన బిఎస్సి, జిఎన్ఎం విద్యార్థులకు లాంప్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞను మేరీ డేవిడ్, కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమాల్లో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్, సీఈఓ డా. యోబు, హాస్పిటల్, కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ పీటర్స్ గవర్నమెంట్ హైస్కూల్ లో విద్యార్థులకు తడి చెత్త మరియు పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం

**- పాల్గొన్న హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**





**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని హైదర్గూడా లో ఉన్న సెంట్ పీటర్స్ గవర్నమెంట్ హైస్కూల్ లో విద్యార్థులకు తడి చెత్త మరియు పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు డి ఈ ఎస్ డబ్ల్యూ అధికారి చైతన్య పాల్గొని పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## నేతాజీ ఆశయాలే యువతకు మార్గదర్శకం..

**- జయంతి వేడుకల్లో ప్రేమ్ కుమార్**



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా మూసాపేట్ లోని జిహెచ్ఎంసి కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన సుభాష్ చంద్రబోస్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వాతంత్ర్య సమరంలో చూపిన అపార ధైర్యం, నాయకత్వం భారత యువతకు చిరస్థాయి స్ఫూర్తి అని పేర్కొన్నారు. "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే నేతాజీ నినాదం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అజరామరం అయిందని ఆయన అన్నారు. దేశం కోసం నేతాజీ చేసిన త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, ఆయన ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలని ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, బీజేపీ నాయకులు శైలేష్, వినోద్, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై డీజీపీకి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ఫిర్యాదు

**హైదరాబాద్ంజనవరి 23 వెలుతురు:**
ఫోన్ ట్యాపింగ్ విచారణ సందర్భంగా అధికారులను కేటీఆర్, హరీశ్ రావు బెదిరించారని, విచారణ అధికారులను భయభ్రాంతులకు గురి చేసేలా మాట్లాడారని... వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీ కి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ పిర్యాదు చేసారు.

## హెల్మెట్ ప్రాణరక్షకమే ట్రాఫిక్ నియమాలే రోడ్డు భద్రతకు మార్గం

**- బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' కార్యక్రమం**
**- హెల్మెట్ల పంపిణీ చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి**



**కుకట్ పల్లి, జనవరి 23 వెలుతురు:**
సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి రంగదాముని చెరువు వద్ద కూకట్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాహనదారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, సరైన నిద్రలేమి, గమ్యస్థానానికి తొందరగా చేరాలనే ఆతృత వంటి కారణాల వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మానవ ప్రాణం అమూల్యమైందని, తన ప్రాణంతో పాటు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని గుర్తు చేశారు. "స్టార్ట్ ఎర్లీ గో స్లోలీ రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి వాహనదారుడు మనసులో పెట్టుకుని ప్రయాణం సాగించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు అత్యంత కీలకమని చెబుతూ, "హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు ఊడిపోతుందనే అపోహతో ప్రాణాలనే ప్రమాదంలోకి నెట్టుకోవద్దు. హెల్మెట్ లేకపోతే జుట్టే కాదు ప్రాణాలకే ముప్పు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజయ్ రాయుడు అండ్ ఫ్రెండ్స్, వడ్డేపల్లి కార్తీక్ రావు తదితరులు హెల్మెట్లు పంపిణీ చేశారు. వారి సేవలను సీపీ రమేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ సీపీ వీరన్న, కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతి రాజ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రత్నకుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీను బాబు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ఎస్పీ సంయుక్త పర్యవేక్షణ..

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పరిశీలన.**





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 23:** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 23తారీకు శుక్రవారం ప్రారంభం అయిన సందర్భంగా దలక్షలాది భక్తుల రాక నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు సుమారు 1000 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు. సీసీటీవీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘా. దొంగతనాల నివారణకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగం. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్, ట్రాఫిక్ ప్లాన్.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయం బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడమే లక్ష్యం..

## ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలు



**గుండాల జనవరి 23 (వెలుతురు):** గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయన చిత్రపటానికి గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య యువజన నాయకుడు ఆవుల సాయి తేజ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల గుండెల్లో భయోత్పాతం సృష్టించిన ధీరుడు, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసమాన పోరాట పటిమతో దేశభక్తి జ్వాలను ప్రజల్లో రగిలించిన ఆజాద్ హింద్ పౌరు అధినేత అమర స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశంలో అతి ప్రతిభావంతుడు నాల్గవ ర్యాంక్ ఐఏఎస్ సాధించిన వ్యక్తి దేశం కోసం స్వతంత్ర పోరాటంలో పాల్గొని తన జీవితాన్నే దేశం కోసం త్యాగం చేసిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత ,వెంపటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ప్రొఫెసర్ మనోహర్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**- బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ**



**నల్లగొండ వెలుతురు జనవరి 23:** యూనివర్సిటీ రిజిస్టార్ విసి పదవులు ఇవ్వకపోవడం చాలా బాధాకరం ఉన్న పదవుల్ని సస్పెండ్ చేయడం కాకుండా బీసీలను సస్పెండ్ చేసి అవమాన పరుస్తున్నారు ప్రకటనలో తెలిపారు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యతను తీయడానికి యూనివర్సిటీలో కొందరు శక్తులు కుట్ల చేస్తున్నారని దీనికి ఆజ్యం పోసే విధంగా యూనివర్సిటీ రిజిస్టర్ నరేష్ రెడ్డి వ్యవహరిస్తున్నారని దీనిని ఉపాధ్యాయ సమాజం గమనించి ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా ఉండాలని వారన్నారు యూనివర్సిటీలో పదవి ఇవ్వకపోగా ఉన్న ప్రొఫెసర్ ఉద్యోగాలు ఉ ఊడా కొడుతుందని వారు అన్నారు బీసీలపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే తక్షణమే ప్రొఫెసర్ మనోహర్ ను వెంటనే వీధిలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం మాట్లాడుతూ, ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని,ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ యొక్క ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ప్రజాస్వామ్యంలో హక్కులతో పాటు ప్రజలకు బాధ్యతలు కూడా ఉంటాయని, ఓటు హక్కు అనేది ప్రతి ఓటరు యొక్క ప్రాథమిక బాధ్యతని, అందువల్ల ప్రతి ఒక్కరు ఎన్నికల సమయాలలో తమ ఓటు హక్కును వినియోగించుకుని పాలనలో భాగస్వాములు అవ్వాలని పేర్కొన్నారు. తదనంతరం సిబ్బంది చేత, విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు ,అకాడమిక్ కోఆర్డినేటర్ జే.చినబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం అనిత, టి. శ్రీనివాసులు, డాక్టర్ నీలిమ, డాక్టర్ జి.సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, అమర్, ఆంజనేయులు, నరేష్, రవి, రాధిక, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23:** భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ధైర్యశాలి,అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో గల సుభాష్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను అహింసతో కాదు,పోరాటంతో ఎదుర్కోవాలని నమ్మిన విప్లవ నాయకుడు,ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి నిదర్శనం బోస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరికే సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, బొడ్డు సాలయ్యా, బొడ్డు శంకరయ్య, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, మన్సూర్ అలీ, నాసర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, కేశవదాసు ఉదయ్, మేడి శంకరయ్య, ఇనయతుల్ల బేగ్, మహమ్మద్ రిజ్వాన్ వార్డ్ సభ్యులు మోటె మహేష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో గల శ్రీ విద్యా సరస్వతీ దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఆలయ నిర్వాహకులు శంకర్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పుష్పార్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు తల్లిదండ్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మహిళా భక్తులు లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. పట్టణ నడిబొడ్డున ఆలయం ఉండటంతో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు.

## వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం

**- సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్**



**జనగామ జిల్లా: దేవరుప్పుల జనవరి 23 (వెలుతురు):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాస వేడుకలను నిర్వహించారు.అందులో భాగంగానే దేవరుప్పుల మండలకేంద్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొని సరస్వతీ దేవి పూజలను నిర్వహించి చిన్నారుల చేత మొదటి అక్షరాలు దిద్దించి,వారికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించారు.లి ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు పిల్లలలో విద్యాసక్తిని పెంచేలా,సాంస్కృతిక వారసత్వాన్ని చాటేలా ఉంటాయని,జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ దేవిని ఆరాధించి,చిన్నారులకు చదువులో విజయం కలగాలని,వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం వల్ల చదువులో రాణిస్తారని,అంగన్వాడీలను ప్రీ-ప్రైమరీ పాఠశాలలుగా మారుస్తున్న తరుణంలో పిల్లలను విద్య వైపు ఆకర్షించడానికి ఒక మంచి మార్గంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్ర కోమలత, అంగన్వాడీ టీచర్లు ఎరుకలి అంజమ్మ,ఈదునూరి సులోచన,చిన్నారుల తల్లులు,ఆయాలు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23:** మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో వసంత పంచమి(సరస్వతీ పూజా)కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ చదువు తల్లి సరస్వతీమాత చిత్రపటానికి పూజలు చేసి,శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, 1నుంచి 10 తరగతి విద్యార్థులు అందరూ భక్తిభావంతో,ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మల్లికార్జున్ మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినం సందర్భంగా పాఠశాలలో అక్షరాభ్యాసం చేసుకోవడం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. చదువు తల్లి సరస్వతీ మాత ఎల్లప్పుడూ విద్యార్థులపై అనుగ్రహాలు కురిపించాలని, విద్యార్థులు తమనైపుణ్యాలు,విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అస్మా, నాగరాజు,సుధా రాణి,శాంతి, మమత, రాజేశ్వరి, అనిత, ముత్యాలు, సాయి, విజయ, సరిత,సునీత, పారిజాత, అస్మతునిస, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టిడిపి పెద్ద ఎత్తున బలోపేతం అవుతోంది

**టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నర్సయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింలు**



**యాదగిరిగుట్ట , జనవరి 23 ( వెలుతురు )** తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని భవిష్యత్తులో తమ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మారుతుందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు అన్నారు . టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం యాదగిరిగుట్టలో ఆయన టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నర్సయ్య తో కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఆయన కొండ కింద విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు రాష్ట్రంలో పెద్ద ఎత్తున టిడిపికి కార్యకర్తల బలం ఉందని అన్నారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఇన్సూరెన్స్ పాలసీతో పాటు కార్యకర్తలకు అనేక ఇతర రకాల సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామని అన్నారు టిడిపికి భవిష్యత్తు రథసారథి యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి విశేష పూజలు నిర్వహించి నారా లోకేష్ కు ఆయురారోగ్యాలు కలగాలని ఆయనకు అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉండాలని స్వామివారిని ప్రార్థించామని నరసింహులు తెలిపారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పెద్దఎత్తున అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారు త్వరలో రాష్ట్ర స్థాయిలో అన్ని మండల గ్రామ కమిటీలు జిల్లా కమిటీలు వేసుకొని రాష్ట్ర కమిటీని ఎన్నుకొని టిడిపిని మరింత పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని అన్నారు . రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టిడిపిదే పైచేయిగా ఉంటుందని అన్నారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నర్సయ్య తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు . ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పెద్ద ఎత్తున పార్టీ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల్ నర్సయ్యను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కుందారపు కృష్ణ చారి, ఆలేరు ఇన్చార్జి రేగు బాల నరసయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ ఉపాధ్యక్షులు డీజే మూర్తి , ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకులు నర్సింగరావు , సాయి, నాగార్జున , మచ్చ నరసింహ గౌడ్ గుండా భాస్కర్ , వనమాల సత్యనారాయణ , ముక్కెర్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులుఅధ్యాపకుల సమావేశం



**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులుఅధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి, అలాగే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తల్లిదండ్రులుఅధ్యాపకుల మధ్య సమన్వయం పెంచే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ... జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొత్తం 1250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని పేర్కొంటూ, పిల్లలు ఇంటికి వెళ్లిన సమయంలో చదువుపై దృష్టి సారించేలా పర్యవేక్షణ అవసరమని సూచించారు. చెడు అలవాట్లు, దుర్వ్యసనాలకు దూరంగా ఉంచడంతో పాటు స్మార్ట్ ఫోన్ల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని విద్యా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సమయానికి కళాశాలకు హాజరయ్యేలా చూసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుంటే



మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పరిసర ప్రాంతాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ కళాశాలలో చేరాలని తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ వెంకటేశం కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. తమ పిల్లలు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నార్కట్ పల్లి పోలీస్ అధికారులనీ టీఈఎంజేయు సభ్యుల ఆధ్వర్యంలో సన్మానం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 23:** నార్కట్ పల్లి స్థానిక పోలీసు అధికారులు సి ఐ నాగరాజు ఎస్ఐ విష్ణు మూర్తి లను టీఈఎంజేయు నియోజకవర్గ కార్యదర్శి బండారు చంద్రశేఖర్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టీఈఎంజేయు నియోజకవర్గ అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్ , టీయూ డబ్ల్యూజే హెచ్ -143 జిల్లా కార్యదర్శి చీరబోయిన మల్లేష్ యాదవ్ లు పాల్గొన్నారు.



**పల్లెపహాడ్ వెలుతురు జనవరి 23:** శుక్రవారం రోజున పల్లెపహాడ్ గ్రామ ఉపసర్పంచ్ రాగుల లత మహేష్ యాదవ్ మరియు వార్డ్ మెంబర్ 4వ వార్డ్ మెంబర్ రేణుక గురు బాలరాజ్ గ్రామ శాఖ అధ్యక్షులు తుపాకి బాలరాజు గుంటి శ్రీను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాగుల మహేష్ కి మెమొంటో ఇవ్వడం జరిగింది

## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు




**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23:** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాద్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ ,మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామలింగేశ్వరుడి నగరోత్సవం..

**- రామలింగేశ్వర స్వామి ఊరేగింపును ప్రారంభించిన**

**- ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 23:** నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవములను పురస్కరించుకుని స్వామి వారి నగరోత్సవం నల్గొండ పురవీధుల శుక్రవారం నాడు శోభాయమానంగా జరిగింది., జిల్లా కేంద్రంలోని రామాలయం ఆవరణంలో ప్రతేక్య ఏర్పాటు చేసిన వాహనంలో స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసి పూజలు నిర్వహించారు..కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై నగరోత్సవాన్ని ప్రారంభించి. భజన చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ చెైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఆలయ ఈవో, నల్గొండ మున్సిపాలిటీ మాజీ చెైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, చెర్వుగట్టు సర్పంచ్ నేతగాని కృష్ణయ్య,భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# యువతకు నేతాజీ స్ఫూర్తి కావాలి

- కుమార్ యాదవ్



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
నేటి యువత మహానేత సుభాష్ చంద్రబోస్ ఆలోచనలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ దివస్) సందర్భంగా శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఉన్న నేతాజీ విగ్రహానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతలో జ్వాలలను రగిలించి, భారత స్వాతంత్ర్య సమరంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సాయుధ దళాన్ని స్థాపించి బ్రిటిష్ సైన్యాన్ని సవాలు చేసిన ధైర్యవంతుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారతమాతను ఆంగ్లేయుల బానిసత్వం నుండి విముక్తి చేయాలనే సంకల్పంతో నిరంతర పోరాటం సాగించిన మహోన్నత దేశభక్తుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నేతాజీ వంటి మహానుభావుల జీవిత గాథలు యువతకు మార్గదర్శకాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. దేశం, ధర్మం పట్ల గౌరవభావం పెంపొందించుకుని ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, విష్ణు, సురేష్, ఆంజనేయులు, శ్రీను, నాగార్జున యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
కూకట్ పల్లి కేంద్రంగా నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సత్కరించి, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో సైబరాబాద్ పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి. ప్రసాద్, రమేష్, కె.వి. రావు, సాయి సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

# రేపు ఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**కూకట్ పల్లి జనవరి 23 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట లో రేపు హోమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలియజేశారు. అమోర్ ఆసుపత్రి, ఆరాధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం దగ్గర ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతోందని తెలియజేశారు. బిపి షుగరు ఈసీజీ కంటి దంత వైద్య పరీక్షలతోపాటు జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచు కోవాల్సిందిగా అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# రంగారెడ్డి జిల్లా తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ టి ఓ సంతోష్

**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 23:**




ఇబ్రహీంపట్నం తపస్ వీరపట్నం మండల శాఖ క్యాలెండర్ 2026 నుమండల అధ్యక్షప్రధాన కార్య దర్శులు వడ్ల రాజేందర్ రాపోలు ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎస్ టి ఓ సంతోష్ చేతుల మీదుగా ఆవిష్కరించ దంజరిగింది ఈకార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ తపస్ మండల గౌరవ అధ్యక్షులు కె రవీందర్ జిల్లా బాధ్యులు ఉదారి నర్సింహా జె కరుణాకర్ రెడ్డి పట్నం కృష్ణ మంచాల మండల అధ్యక్షులు రావుల శివకుమార్ యాచారం మండల అధ్యక్షులు విజేందర్ రెడ్డి రాము శ్రీరామ్ రెడ్డి తపస్ మహిళా బృందం సంజీవ రాణి నందిత శ్రీలత కరుణాకర్ మహేష్ రాము శివకుమార్ నరేందర్ సంతోష్ మరియు కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి కలెక్టరేట్ సమావేశమందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 23**



జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్లు విక్టర్ , మధుమోహన్ పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.



ఓటరు ప్రతిజ్ఞ:
భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే

- ప్రతి వాహనదారుడు సీట్ బెల్ట్ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి






యాచారం మండల కేంద్రంలో హెల్మెట్ ధరించి బైక్ నడుపుతున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం వెలుతురు జనవరి 23:**
యాచారం మండలం కేంద్రములో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా యాచారం మండలం స్టేషన్ వారి ఆధ్వర్యములో ప్రజలకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ అవగాహనా కల్పించే కార్యక్రమము లో భాగంగా తలకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని నిర్వహించగా ఈకార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరు అయిన ఎమ్మెల్యే తలకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని ప్రారంభించారు యాచారం మండలం సహకార బ్యాంక్ నుండి యాచారం బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు అనంతరంయాచారం బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అందరూ రోడ్ల పైన వా హనాలు నడిపేటప్పుడు భాద్యతగావాహనాలు నడపాలని అందరూ హెల్మెట్ ధరిస్తూ బైక్ నడపలనికారు నడిపే వాళ్ళు సీట్ బెల్టు ధరించాలి మద్యము సేవించి వాహనాలునడు పరాదని అన్నారు అందరూ సురక్షతంగా ఇళ్లకు చేరాలన్నదే మాఆ కాంక్ష అన్నారుపోలీస్ లకు ప్రతి ఒ క్కరు సహకరించాలని కోరారు ప్రజల ప్రాణాలుకాపాడే ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు పోలీస్ శాఖ వారికీ అభినందనలు తెలిపారు ప్రజాప్రతినిధులు నాయకులూ సమాజముపట్ల భాద్యతగా పౌరులు అందరూ చౌరవతీ సుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమములో ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి ఎస్ ఐలు పోలీస్ సిబ్బంది మరియుప్రజ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులూ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేవాదాయ భూముల జోలికి వెళ్లినవారు చరిత్రలో భాగుపడ్డ దాఖలాలు లేవు

- భూములు స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తున్నాం
- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 23;**
ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని శ్రీ ఓంకా రేశ్వరాలయానికి చెందిన దేవాదాయ భూములను పరిశ్రమల పేరుతో స్వాధీనం చేసుకునేం దుకు ప్రభుత్వం ప్రయత్నాలుచేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ఈ దేవాదాయ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కౌలురైతుల కడుపు కొట్టే విధంగా ప్రభుత్వ నిర్ణ యా లు ఉండటం దుర్మార్గమైన చ ర్యగా పేర్కొన్నారు ఈ విషయమై ఆయా గ్రామాలకు చెందిన రైతు నాయకులు బీఆర్ ఎస్ పార్టీ నాయకు లు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని కలిసి తమఆవేదనను తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ భూములను ముట్టుకుంటే చరిత్ర క్షమించదు దేవుడి భూముల జోలికి వెళ్లినవారికి చరిత్రలో ఎప్పుడూ భాగుపడ్డ దాఖలా లు లేవు అని హెచ్చరించారు ప్రభుత్వం తక్షణమే ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రానున్న రోజుల్లో రైతుల తరపున బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని స్పష్టంచే శారుదేవాలయాల ఆస్తులను రైతుల హక్కులను కాపా డేందుకు బీఆర్ఎ స్ పార్టీ చివరి వరకు పోరాడుతుంద ని అన్నారు కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి యాచారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ మేడిపల్లిమాజీ సర్పంచ్ భాష సీనియర్ నాయకుడు రాజు నాయక్ నందివనపర్తి గ్రామ ఉపసర్పంచ్ శ్రీశైలం కృష్ణ వరప్రసాద్ రెడ్డి వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నా రు

# జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న డ్రైనేజీలు పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 23**
గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, నిజాం సాగర్ సమీపం లో ఉన్న డ్రైనేజీ ను శుక్రవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వెలుపల ఉన్న డ్రైనేజీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





పరిశీలించారు. డ్రైనేజీ సమస్యల వల్ల పాఠశాల పరిసరాల్లో అసౌకర్యం ఏర్పడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో డ్రైనేజీ పనుల స్థితిగతులను వెరిఫై చేయించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించాలని , పిచ్చి మొక్కలు తొలగించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో ఎం ఆర్ ఓ జనార్దన్,కమిషనర్ రాజేందర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి సేకరణలో కామారెడ్డి జిల్లా కు రాష్ట్ర స్థాయి గుర్తింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 23**
రాష్ట్రంలోని 32 వరి సేకరణ జిల్లాల పనితీరును సివిల్ సప్లై కమిషనర్ సమీక్షించగా, సేకరణ, సయోధ్య, ఖీజ× క్లెయిమ్‌లు తదితర ఐదు వేర్వేరు కేటగిరీల కింద అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఐదు జిల్లాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి విభాగంలో మెరుగైన పనితీరు కనబరిచిన జిల్లాలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ ప్రశంసించారు. ఈ క్రమంలో రైతులకు సకాలంలో మీూా చెల్లింపులు విభాగంలో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. రైతులకు మూడు రోజుల్లోపు మీూా చెల్లింపులు పూర్తిచేయడం ద్వారా జిల్లా అద్భుతమైన పనితీరును కనబరిచినందుకు, కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు ఐవీ శ్రీకాంత్‌లకు పౌరసరఫరాల శాఖ మంత్రి, జజూా చేతుల మీదుగా కమెండేషన్ సర్టిఫికెట్లు శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేట, ప్రాణహిత హాల్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఐజూూ వెంకటేశ్వర్లు, ఐవీ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ వారి మార్గనిర్దేశం, సంబంధిత అధికారుల సమన్వయ కృషి ఫలితంగానే కామారెడ్డి జిల్లా వరి సేకరణలో ఈ గొప్ప రాష్ట్ర స్థాయి గుర్తింపును సాధించిందని తెలిపారు.



# ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం సందర్భంగా కబడ్డీ క్రీడల ప్రారంభోత్సవం కరపత్రం విడుదల చేసిన ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ క్రీడాకారులు



**మంచాల వెలుతురు జనవరి 23:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి జాతర ఉత్సవాల సందర్భం గా కబడ్డీ క్రీడల కరపత్రం విడుదల చేసిన ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ క్రీడా కారులు క్రీడలు ప్రారంభం జనవరి 26 తేదీనుండి ఫిబ్రవరి 2 తేదీ వరకు క్రీడలు నిర్వహి స్తారు ఆరుట్ల గ్రామ యువకులు కబడ్డీ క్రీడలోపాల్గొ నవలసిందిగా కోరుతున్నాం సాయంత్ర ము 7గంటల నుండి కబడ్డీ మ్యాచ్ నిర్వహించ బడుతుంది పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆరుట్ల యువకులను కోరుతున్నాం పెద్దమనుషులు అందరు కూడా రావాలని క్రీడాకారులు కంబాలపల్లి భాస్కర్ ప్రజాసంఘాల అధ్యక్షులను కలవడం జరిగింది ఇందులో పాల్గొన్నవాళు ఎండి గఫార్ ఎండి జాంగిర్ అర్ మహేష్ అర్ రజినీకాంత్ అర్ రాజు ఎన్ గణేష్ సిహెచ్ శివారెడ్డి బి కిట్టు సిద్దు ఆకాష్ లక్ష్మణ్ ఎన్ రమేష్ ఎన్ రాము ఆరిఫ్ జి శ్రీని వాస్ టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్బంగా క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజ్ గౌడ్



**మునుగోడు వెలుతురు జనవరి 23:**
మునుగోడు మండలంలో పలివెల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను గ్రామ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజు గౌడ్ ప్రారంభించారు. ఈ క్రీడలను మానసికంగా ఉల్లాసంగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యానియులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులతో వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 23**
జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు , స్టోర్ రూమ్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత కటకం లోకేష్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**
కరీంనగర్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని 25వ డివిజన్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పలక, బలపం, స్నాక్స్ అందించారు. ఈ సందర్భంగా కటకం లోకేష్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం చిన్నారులపై ఉండాలని , జ్ఞానం , విద్యను , మేధో శక్తిని ప్రసాదించాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నట్లు చెప్పారు.

## పనిదినాల పెంపుదలే లక్ష్యంగా 'వి.బి.జి రాంజీ' చట్టం

**- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి**



**మంచిర్యాల వెలుతురు జనవరి 23:**



ఉపాధి హామీ కూలీల సంక్షేమం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మార్పులు చేపట్టిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'వి.బి.జి రాంజీ' వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనిదినాలను 100 నుండి 125 రోజులకు పెంచడమే లక్ష్యంగా కేంద్రం బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుండి రూ. 1.5 లక్షల కోట్లకు పెంచిందన్నారు. కొత్తగా తెచ్చిన వి.బి.జి రాంజీ చట్టం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి 125 రోజుల పని కల్పించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం చట్టంలో 'రాముడి' పేరు ఉందనే అక్కసుతోనే కాంగ్రెస్ పార్టీ దీనిపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు. యూపీఏ పదేళ్ల పాలనలో రూ. 1.80 లక్షల కోట్లు కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో రూ. 8 లక్షల కోట్లు కేటాయించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోపతి రాజయ్య, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని కాపాడడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత

**- కోదండ రామాలయంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి**





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్క హిందువు బాధ్యతగా మెలగాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని శాంతినగర్ లో గల శ్రీ కోదండ రామాలయంలో రూ.5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు బీజేపీ నాయకులు, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు సంతోష్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ఆలయాలను పూర్తి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి చేపడతామన్నారు. శాంతినగర్ కోదండ రామాలయం ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థినులకు రహదారి భద్రతపై అవగాహన



**నేరడిగొండ వెలుతురు జనవరి 23:**
రహదారి భద్రతా మాసోత్సవాలలో శుక్ర వారం రోజున ఆదిలాబాద్ జిల్లా, నేరడిగొండ మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, రహదారి సూచికలు (సంకేతాలు) యొక్క ప్రాముఖ్యతను వివరించి, అవి రోజువారీ జీవితంలో ఎలా పాటించాలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పాదచారులుగా, సైకిల్ / వాహన ప్రయాణికులుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అవగాహన పొందారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా మెటారు వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకి తీవ్ర గాయాలు తగలకుండా రక్షణ లభిస్తుంది. ఇది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన ప్రాణాలను కాపాడుకునే ముఖ్యమైన భద్రతా చర్య.చివరగా, రహదారిపై సురక్షితంగా ప్రవర్తిస్తామని, ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తామని విద్యార్థులతో కలిసి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్, శ్వేత, ఎఏంవిఐ, సంతోష్ గారు ప్రైమరీ హెల్త్ కోఆర్డినేటర్, షాహిని కౌసర్ ప్రిన్సిపాల్, పాఠశాల మరియు కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
అదిలాబాద్ ఎమ్మెల్యే గారైన పాయల్ శంకర్ ప్రధాన అతిథిగా అదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వారీగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది: అదిలాబాద్ అర్బన్ 162 చెక్కులు మావళ మండలం 27 చెక్కులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో వివాహం అనంతరం వారం రోజుల్లోనే కళ్యాణ లక్ష్మి సహాయం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. వివాహ ఖర్చుల కారణంగా తల్లిదండ్రులు అప్పులు చేసి వడ్డీల భారం భరించాల్సి వస్తోందని, ఆ భారం తగ్గించేందుకే తాను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగకరమని, ఇది అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత మండలాల తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ చూపంతా కరీంనగర్ కార్పొరేషన్ వైపే..

- **మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం**
- **గెలిచే చోట పాతవాళ్లకే టిక్కెట్లు ఇస్తాం**
- **బీజేపీలోకి వచ్చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు రెడీగా ఉన్నారు**
- **కలిసికట్టుగా పనిచేద్దాం.... కాషాయ జెండా ఎగరేద్దాం**
- **పార్టీ నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్**
- **కేంద్ర మంత్రి సమక్షంలో 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సత్యనారాయణరెడ్డి చేరిక**
- **6వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సహా పలువురు నేతలు బీజేపీలో చేరిక**









**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**
కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈసారి బీజేపీకి మంచి వాతావరణం ఉందని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారిని సాదరంగా ఆహ్వానించడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. శుక్రవారం రోజున కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్, సీనియర్ నేతలు ఓదేలు, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుల్లెల పవన్, బోయినపల్లి ప్రవీణ్, గుజ్జ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నాయకు లను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ "బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండే. ఇప్పుడు వరుసగా 3సార్లు అధికారం లో కొనసాగుతోంది."అని చెప్పారు. దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ వారసత్వ కుటుంబ రాజకీయాలతో దేశాన్ని కుంటుపడేసిం దన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో కసితో పనిచేస్తున్నామని చెప్పారు. "కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కసితో పనిచేస్తున్న జిల్లాల్లో కరీంనగర్ అగ్రస్థానంలో ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్ లో కరీంనగర్ జిల్లా కార్యకర్తల భాగస్వామ్యం చాలా ఎక్కువ. కరీంనగర్ కార్యకర్తల సహకారంవల్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సక్సెస్ అయిన. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది"అని పేర్కొన్నారు. "బీజేపీకి అద్భుతమైన మంచి వాతావరణం ఉంది. ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్లను రానీయకుండా కొందరు అడ్డుకోవాలనుకుంటున్నారు. ఇది సరికాదు. కరీంనగర్ మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకోవాలంటే... అందరం కలిసి పనిచేయాలి"అని కోరారు. కరీంనగర్ మేయర్ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, అందుకోసం దేనికైనా తెగించడానికి సిద్ధపడదామని చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తాకిడి ఎక్కువగా ఉందని, ఒక్కో డివిజన్ కు 20 మందికిపైగా టిక్కెట్ ఆశిస్తున్నారని చెప్పారు. గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే తప్పనిసరిగా టిక్కెట్లు ఇస్తామని, కష్టపడినా గెలిచే అవకాశం లేనిచోట ప్రత్యామ్నాయం చూస్తామని తెలిపారు. వివిధ సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, టిక్కెట్లు రానివారిని సముదాయించాల్సిన బాధ్యత జోన్ అధ్యక్షులు, పార్టీ నేతలపైనే ఉందని చెప్పారు. "వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలోకి వచ్చినా వాళ్లకే టిక్కెట్లు గ్యారంటీగా ఇస్తామనే అవకాశమే లేదు. అంతిమంగా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపు ఉంటుంది"అని స్పష్టం చేశారు.

## తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలో రోడ్డు సేఫ్టీ పై అవగాహన..

**ఇచ్చోడ వెలుతురు జనవరి 23:**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో శుక్రవారం రోజున ఇచ్చోడ మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అప్‌గ్రేడ్ చేయబడిన రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలురు) విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు జి.ప్రదీప్ కుమార్ గౌడ్ ఎంవీఐ, సీఐ రాజు, మోథే శ్వేత (ఎఏంవిఐ), ప్రిన్సిపాల్ ఎస్. కిషన్ చౌహాన్ మరియు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. విద్యార్థులకు రోడ్డు సంకేతాలు (సంజ్ఞలు) గురించి తెలుసుకోవడం ఎంతో అవసరం. రోడ్డుపై ప్రయాణించే ప్రతి వ్యక్తి భద్రత రోడ్డు సంకేతాలను



సరిగా అర్థం చేసుకుని పాటించడంపై ఆధారపడి ఉంటుంది. మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని సంకేతాలు మనకు సరైన దారిని చూపుతూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకునేందుకు సహాయపడుతాయి. మరికొన్ని సంకేతాలు రహదారి పరిస్థితులు, వేగ పరిమితులు, మలుపులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తాయి. ఇంకొన్ని సంకేతాలు ప్రమాదాల అవకాశాన్ని సూచిస్తూ డ్రైవర్లు మరియు పాదచారులను ముందుగానే అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రోడ్డు సంకేతాలను చిన్ననాటి నుంచే విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో రహదారి భద్రతపై అవగాహన పెరిగి, బాధ్యతాయుతమైన పౌరులుగా మారేందుకు దోహదపడుతుంది. అందుకే విద్యార్థులకు రోడ్డు సంకేతాల ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో చేయించటం జరిగింది. ఈ ప్రతిజ్ఞ ద్వారా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, వాహనాలు నడిపేటప్పుడు మరియు రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలను అనుసరించాలి, ట్రాఫిక్ సంకేతాలు మరియు సూచనలను గౌరవించాలి అనే విషయాలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు రోడ్డు భద్రతను తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని సంకల్పించగా, రహదారి ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ముఖ్యమో తెలియజేయడం జరిగింది. ఈ విధంగా ప్రతిజ్ఞ కార్యక్రమం అందరిలోనూ బాధ్యతాభావాన్ని పెంపొందించి, సురక్షిత రహదారుల నిర్మాణానికి ప్రేరణనిచ్చింది.

## తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు భారతీయ జనతా పార్టీ దే: ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు భారతీయ జనతా పార్టీ దేనిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆదిలాబాద్ లోని పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు పై తీసుకోవాల్సిన కార్యచరణ పై చర్చించారు. ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికలపై జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. పార్టీ నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ప్రజలు నేడు బిజెపి నాయకత్వంపై విశ్వాసంతో ఉన్నారన్నారు. 49 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద ఘటిక క్రాంతి. రాజు. మాధవరావు. వెధ వ్యాస్. నాయకులు పాల్గొన్నారు





## 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేసిన మొహీద్ పటేల్



సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలో జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో, సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ హన్మయ్య, ఉపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ మన్నాన్, మొహమ్మద్ పాషా మియా, ఎం.ఏ. ఫహీమ్, సిరాజుద్దీన్, సమ్రీన్ సుల్తానా, అస్రా బేగం, ఇమ్రాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఐఎం నాయకులు ఎం.ఏ. జబ్బార్, షేక్ అంజద్, చాంద్‌పాషా, మజార్ సాజిద్, మోహ్సిన్, మొయిజ్ ఖాన్, షరీఫ్ ఖురేషీ, అబ్దుల్లా ఉస్మాన్ ఇమ్రాన్, అహద్ తదితరులు మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ నారాయణఖేడ్ ఉన్నత పాఠశాలలో ఈరోజు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు వసంత పంచమి విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 70 మంది చిన్నారులకు శ్రీ శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు మరియు శ్రీ మలమంచి మోహన్ జోషి చేతులమీదుగా అక్షర స్వీకారం చేయించడం జరిగింది. పాఠశాల ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు శ్రీ దారం వీరేశలింగం, కార్యదర్శి శ్రీ డాక్టర్ అర్థం చంద్రశేఖర్, శ్రీ శివరాజ్, శ్రీ డాక్టర్ వడ్ల రాజయ్య, శ్రీ శ్రీశైలం, విభాగ్ అంకెక్షక్ శ్రీ బంజే వీరప్ప ఆచార్యులు, మాతాజీలు,పోషకులు ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 115మంది రైతులకు ప్లాట్ల కేటాయింపు

**అమరావతి,జనవరి23( వెలుతురు):**
అమరావతిలో రాజధాని రైతులకు ఈ–లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు చేసినట్లు ఏపీ సీఆర్డీఏ అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఎ÷–లాట్లను కేటాయించిన వారు పేర్కొన్నారు. ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ఎ÷–లాట్లు మాత్రమే కేటాయిస్తున్నామన్నారు. పల్లపు ప్రాంతాలు, సమాధుల సమీపంలో ఎ÷–లాట్లు కేటాయిస్తున్నారనేది కొంత మంది అపోహ మాత్రమేనని తెలిపారు. దక్షిణ ముఖంగా వచ్చిన ఎ÷–లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ఎ÷–లాటుగా పరిగణించలేదని అన్నారు. రిటర్నబుల్ ఎ÷–లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం ప్రక్రియ జరిగిందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

# జనరల్ వార్తలు

## ఎస్జిఎఫ్ గేమ్స్ లో రన్నర్ కప్




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
సంగారెడ్డి జిల్లా :- మహబూబాద్ జిల్లాలో రాష్ట్రస్థాయి లో ఎస్జిఎఫ్ గేమ్స్ లో రగ్బీ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు తరపున ఫైనల్ చేరుకొని రన్నర్ కప్ గెలుచుకున్నారు. కాగా ఇట్టి జట్టులో చాప్ట పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని విశాంత్, ప్రవీణ్ ,బబ్లు,అవినాష్ ,శరత్ లను శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఈశ్వరయ్య, మారుతీ, శ్రీనివాస్, రాజారాం, భూమయ్య, కిషన్, శోభా, కిషన్, బాబురావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలోని వసంత పంచమి పురస్కరించుకొని ర్యాకల్ పోతనపల్లిలో శివ స్వాములు శుక్రవారం 'ఏకబిల్వం' మొక్కను నాటారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ర్యాకల్ పోతనపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శుభప్రదమైన ఈ రోజున గ్రామ ఆలయ ప్రాంగణంలో శివ స్వాముల ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన 'ఏకబిల్వం' మొక్కను నాటడాన్ని గ్రామస్తులు కొనియాడారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
సంగారెడ్డి జిల్లా :- ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రేట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 129 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర ఉద్యమంలో దేశానికి ఎనలేని సేవలు అందించారు తెలిపారు యువత సుభాష్ చంద్రబోస్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని దేశభక్తి కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో యువకులు బోయిని శ్రీనివాస్ ,సురేష్ గౌడ్, పండరి రావు పాటిల్, అశోక్ రెడ్డి, శివ కుమార్, పండరి రెడ్డి, వంశి రెడ్డి, గోపి రాజ్, బాల్గొండ,అనిల్ కుమార్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డు నుంచి బీజేపీ టికెట్ కోరిన హారిక నిఖిల్ యాదవ్

**- యువతకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ రాజకీయ వాతావరణం రోజు రోజుకీ మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. అన్ని రాజకీయ పార్టీలు తమ బలాన్ని పెంచుకునే దిశగా వ్యూహాలు రచిస్తున్న తరుణంలో 23వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన హారిక నిఖిల్ యాదవ్ బీజేపీ పార్టీ తరపున కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. శుక్రవారం ఆమె బీజేపీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, గొల్ల భాస్కర్, రమేష్ రెడ్డి బసంతపూర్ లకు అధికారికంగా అప్లికేషన్ సమర్పించి, తనకు పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా హారిక నిఖిల్ యాదవ్ మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో యువత పాత్ర చాలా విలువైనదని, జిల్లా స్థాయి నాయకులు మరియు ఇన్చార్జిలు యువతరానికి అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ సేవలపై ఈఎంఆర్ఐ అధికారుల ఆకస్మిక తనిఖీ

**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ సేవల పనితీరును ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ఫకీర్ దాస్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బోయిని సంపత్ ఆధ్వర్యంలోని బృందం 108, 102 అంబులెన్సుల్లో అందుబాటులో ఉన్న మందులు, అత్యవసర వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, రికార్డులు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సేవలు అందించాలని, అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## జహీరాబాద్‌లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- 9రైతులకు క్వింటాల్‌కు రూ.8,000 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపిన అధికారులు...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, ఏడీఏ బిక్షపతి సంయుక్తంగా ప్రారంభించారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్ సౌజన్యంతో డీసీఎంఎస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కందుల కొనుగోలు కేంద్రం రెండు నెలలపాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతు ధరగా క్వింటాల్‌కు రూ. 8,000 నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న కందులనే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. కందుల్లో మట్టి పెల్లలు, రాళ్లు వంటి మలినాలు రెండు శాతం మించకూడదని, తేమ శాతం గరిష్టంగా 12 శాతం లోపు ఉండాలని తెలిపారు. అలాగే దెబ్బతిన్న గింజలు, రంగు మారిన గింజలు రెండు శాతం కంటే తక్కువగా ఉండాలని సూచించారు. రైతులు కందులను శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే పూర్తి స్థాయిలో మద్దతు ధర లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన డబ్బు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఇందుకోసం రైతులు తప్పనిసరిగా ఏఈఓ జారీ చేసిన పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అధికారులు కోరారు.

## 4వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని సవిత్రమ్మ వినతి



**జహీరాబాద్ వెలుతురు, జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో రాబోయే రోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టణంలోని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ అల్గోల్ సవిత్రమ్మ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలుకు దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా సవిత్రమ్మ తరపున ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ఔన్నత్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం చురుగ్గా పనిచేశామని, గతంలో గ్రామ ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందిన అనంతరం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అనుభవం తమకు ఉందన్నారు. కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రంజోల్ పరిధిలోని 4వ వార్డు జనరల్ మహిళగా రిజర్వు కావడంతో, తన అనుభవాన్ని, సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. చంద్రశేఖర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్‌లకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**- ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ**

**- సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, వెలుతురు, జనవరి 23:**
మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు.

కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

## విశిష్ట గోల్డ్ స్టోర్ ను ప్రారంభించిన నటి ఐశ్వర్య రాజేష్

**హైదరాబాద్ వెలుతురు, జనవరి 23:**
వైవిధ్య భరతమైన బంగారు వజ్రాభరణాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని సినీనటి ఐశ్వర్య రాజేష్ అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో నూతనంగా ఏర్పాటుచేసినవిశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ ను ప్రారంభించారు. విశిష్ట షో రూమ్ లో గోల్డ్ అండ్ డైమండ్ ఆభరణాలు ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారన్నారు.

ఇక లైట్ వెయిట్ డైమండ్ జ్యూవెలరీ అంటే ఎంతో ఇష్టపడతానన్నారు. ఇక విశిష్టలో విభిన్నంగా, సంప్రదాయ శైలిని ఆధునికతతో సమ్మిళితంగా చేసిన డిజైన్లు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గోల్డ్ పోల్కి జువెలరీపై నో వేస్టేజ్ మెకింగ్, లక్ష రూపాయల కొనగోలు పై సిల్వర్, గోల్డ్ కాయిన్స్ అందిస్తున్నట్లు విశిష్ట సీఈవో సిందుజా, ఎండి ఆనంద్ తెలిపారు.

## ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

**- కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**- జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

**- సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ**




**హైదరాబాద్,జనవరి23( వెలుతురు):**
మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ



ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్ఎస్ఆర్ గార్డె÷న్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు.

వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గా÷-దగ్గ÷న్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్‌బీ కాలనీలలో బ్లాక్ స్పాట్‌లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, 'పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్‌టీఓ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు.

# మంత్రులకు మున్సిపల్ టెన్షన్.. ఇంచార్జ్ మంత్రులకు సెగ..

## నేటినుంచి విశాఖ ఉత్సవ్




**విశాఖపట్టణం,జనవరి23( వెలుతురు):**
అట్టహాసంగా తొమ్మిది రోజులు నిర్వహించ తలపెట్టిన విశాఖ ఉత్సవ్ శనివారం నుంచి ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇటీవల హోంమంత్రి లోగోను ఆవిష్కరించారు. విశాఖ ఉత్సవ్‌కు పది లక్షల మంది వస్తారని పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి వెల్లడించారు. వారి కోసం ఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదీ ఆఫ్‌లైన్ ప్రచారం ఇప్పటివరకూ చేపట్టలేదు. కనీసం మీడియాకు కూడా వివరాలు చెప్పలేదు. ఉత్సవాల ప్రారంభానికి ఇంకా 24 గంటలే సమయం ఉంది. ఈ ఈవెంట్ నిర్వహణ బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన ఓ మీడియాకు అప్పగించారు. పర్యాటక శాఖ అధికారుల పాత్ర నామమాత్రంగా మారింది. ఈవెంట్ నిర్వాహకులను గట్టిగా అడిగే అవకాశం లేదు. అంతా విజయవాడ అధికారులే చూసుకుంటున్నారని, తమకు ఏమీ తెలియదనే చెబుతున్నారు. బీచ్‌లో విద్యుద్దీప కాంతులతో ఫుడ్ స్టాళ్లు, సినీ గాయకులతో పాటలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక కళాకారులతో కార్యక్రమాలు అని ప్రకటించినా, ఏ కళలు ప్రదర్శిస్తారో పెదవి విప్పడం లేదు.

## హోర్డింగ్ కూలడంతో వ్యక్తికి గాయాలు

**ములుగు, జనవరి23( వెలుతురు):**
మేడారంలో అధికారుల నిర్లక్ష్యం భక్తుల ప్రాణాల మీదకు తెచ్చింది. హరిత వై-జంక్షన్ దగ్గర లైటింగ్ నేమ్ బోర్డు ప్రమాదవశాత్తు కిందపడటంతో ఎడ్ల నర్సయ్య అనే భక్తుడికి గాయాల య్యాయి. నేను ప్రమాదంలో చిక్కుకున్న పోలీసులు, అధికారులు మానవమాత్రంగానైనా సాయం చేయలేదని క్షతగాత్రుడు వాపోయాడు. బోర్డు కుప్పకూలడానికి పోలీసులే కారణం. లైటింగ్ నేమ్ బోర్డులో ఇరుకున్న నన్ను పోలీసులు కాపాడలేదని అన్నాడు. నా భార్య బ్రతిమలాడిన అక్కడ ఉన్న పోలీసులు కనికరించలేదన్నారు. బయట వ్యక్తులు 20 మంది వచ్చి నన్ను బయటకి తీసారు.పోలీసులున్నది భక్తుల కోసం కాదా అని నర్సయ్య ప్రశ్నించారు. జాతర నిర్లక్ష్యాన్ని గోప్యంగా ఉంచేందుకు మంత్రాంగం నడుపుతున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


## ట్రంప్ ఎందుకిలా...

**న్యూఢిల్లీ, జనవరి23( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారంతో విర్రవీగుతున్నాడు. వెనుజువెలా అధ్యక్షుడిని సైలెంట్ ఆపరేషన్‌తో అదుపులోకి తీసుకున్న తర్వాత ట్రంప్ అహంకారం తలకెక్కింది. ఈ క్రమంలో గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని విర్రవీగుతున్నాడు. ఫ్రాన్స్ నేత ఇమాన్యుయల్ మాక్రో గ్రీన్‌ల్యాండ్ ఆక్రమణను విభేదించారు. ఇద్దరూ లేఖల ద్వారా గొడవ పడుతున్నారు, వైట్ హౌస్ వాటిని బహిర్గతం చేస్తోంది. దీని ఫలితంగా ట్రంప్ ఫ్రెంచ్ షాంపేన్, వైన్ దిగుమతులపై 200% సుంకాలు ప్రకటించారు, ఇది ద్వైపాక్షిక ఒత్తిడిని పెంచిందిఇక ట్రంప్ నేతృత్వంలో 'గ్లోబల్ పీస్ కమిటీ' ఏర్పాటవుతోంది. చేరాలంటే ప్రతీ దేశం 10 కోట్ల డాలర్లు చెల్లించాలి. చిన్న దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. భారత్, పాకిస్తాన్‌తో పాటు అనేక దేశాలకు ఆహ్వానాలు పంపారు. ఉగ్రవాద సమస్యలతో పోరాడే పాకిస్తాన్‌ను చేర్చడం అంతర్జాతీయంగా చర్చనీయం. మాక్రో దీన్ని వ్యతిరేకిస్తూ ట్రంప్ లక్ష్యంగా మారారు. ఇక వరల్డ్ పీస్ బోర్డుతో గాజాను పునర్నిర్మించాలని ట్రంప్ భావిస్తున్నారు.యూఏఈ అధినేత షేక్ మహ్మద్ బిన్ సయ్యద్ భారత్‌కు రెండు గంటల సందర్శన చేశారు. ప్రధాని మోదీ విమానాశ్రయంలో స్వయంగా స్వాగతం పలికి, ఒకే వాహనంలో ప్రయాణించారు. రక్షణ ఒప్పందాలు, 0.5 బిలియన్ టన్నుల ఎల్పీజీ సరఫరా, చిన్న మాడ్యులర్ రియాక్టర్లు, ఏఐ సమ్మిట్‌లో సహకారం చర్చనీయాంశాలు. భారత ఆయుధాలను కలిసి విక్రయించే అవకాశాలు కూడా ఉన్నాయి. యూఏఈ ఆఖఐఇ లో చేరి, పాకిస్తాన్ వీసాలపై ఆంక్షలు విధించడంతో భారత విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పోలెండ్ డెప్యూటీ ప్రధానితో ఉక్రెయిన్ విధానం, రష్యన్ ఇంధనాలపై తీవ్రంగా వాదించారు. వెమా ట్రయాంగిల్ (ఫ్రాన్స్, జర్మనీ, పోలెండ్) సందర్భంగా భారత్‌పై ఆరోపణలు చేశారు. పోలెండ్?పాకిస్తాన్ సంబంధాలు, ఉక్రెయిన్ సరిహద్దు ఒత్తిడి మధ్య భారత్ స్వార్థాలను కాపాడుకోవాలి. ఉ?ఖతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రానుంది, పోలెండ్‌కు భారత అవసరం ఎక్కువ. ట్రంప్ గాజా పునర్నిర్మాణానికి ప్రపంచ శాంతి బోర్డ్‌ను ప్రతిపాదిస్తున్నారు.అమెరికా వ్యతిరేక వ్యాఖ్యలకు భారత్ దృఢంగా స్పందిస్తోంది. యూఏఈతో పరస్పర అవసరాలు, పోలెండ్‌తో వాణిజ్య అవకాశాలు లెక్కించి ముందుకు సాగుతోంది. ట్రంప్ పీస్ కమిటీలో భారత పాత్ర కీలకం కావచ్చు. జాతీయ లాభాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఈ వ్యూహం ప్రపంచ రంగంలో భారత్ బలాన్ని పెంచుతోంది.

## ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న భారత్

**న్యూఢిల్లీ, జనవరి23( వెలుతురు):**
డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చి ఏడాదైంది. మొదటిసారి అధ్యక్షుడు అయ్యాక భారత్‌కు మంచి మిత్రుడిగా ఉన్నాడు. మోదీకి అత్యంత సన్నిహితంగా మెదిలాడు. 2.0 పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోంది. అమెరికా ప్రయోజనాలకన్నా వ్యక్తిగత ప్రయోజనాలకే ట్రంప్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రపంచ దేశాలపై రివర్స్ టారిఫ్‌లు విధించారు. ఇప్పటికీ తన మాట వినని దేశాలపై కక్ష్య సాధింపునకు దిగుతున్నాడు. ట్రంప్ భారత ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించి వాణిజ్య ఒత్తిడి తీర్చుకుంటుంటే, మోదీ సైలెంట్‌గా ట్రంప్ కీలెరిగి వాత పెడుతున్నారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే తృణధాన్యాలు, ముఖ్యంగా పప్పు దినుసులపై 30 శాతం సుంకం వేసి రాయితీలు రద్దు చేసింది. ఈ వ్యూహాత్మక చర్య అమెరికా రైతులను వణికిస్తుంది.ట్రంప్ గతంలో రష్యన్ చమురు దిగుమతులు, గ్రీన్ ఎనర్జీ విషయాలతో భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు పెంచాడు. భారతదేశం దీనికి ప్రకటనలు చేయకుండా, అక్టోబర్‌లో ఈ నిర్ణయం తీసుకుని నవంబర్ నుంచి అమలు ప్రారంభించింది. ప్రచారం లేకుండా జరిగిన ఈ చర్య అమెరికా పప్పు ఎగుమతులను గణనీయంగా ప్రభావితం చేసింది.అమెరికాలోని నార్త్ డకోటా, మోంటానా రాష్ట్రాల్లో పప్పు దినుసుల సాగు ప్రధానం. ఈ సుంకాల వల్ల భారత మార్కెట్‌లో వాటా తగ్గడంతో స్థానిక రైతులు కష్టాలు అనుభవిస్తున్నారు. సెనేటర్లు కెవిన్ క్రామర్, స్టీవ్ డెయిన్స్ ట్రంప్‌కు లేఖ రాసి, భారతీయులు పప్పులు ఎక్కువగా తినే దేశమని, ఈ సుంకాలు తొలగించాలని మొరపెట్టారు. మూడున్నర నెలల తర్వాత ఈ లేఖతో మాత్రమే విషయం వెలుగులోకి వచ్చింది2019లో కూడా ట్రంప్ సుంకాలకు భారత్ ఇలాంటి సమాధానం ఇచ్చి, అతన్ని మోదీకి లేఖ రాయించింది. ఇప్పుడు అదే భావన పునరావృతం అవుతోంది. ట్రంప్ అరవటలతో ముందుకు వెళ్తుంటే, భారత్ అమలును ఆయుధంగా చేసుకుంది. దేశీయ రైతుల రక్షణకు 'నో కాంప్రమైజ్' విధానం పాటిస్తూ, వాణిజ్య యుద్ధంలో బలమైన స్థానం సంపాదించింది.మోదీ, జైశంకర్, పీయూష్ గోయల్, దోవల్‌లాంటి నాయకులు కలిసి ఈ వ్యూహాన్ని రూపొందించారు. ఒకరు విదేశీ వ్యూహాలు రూపొందించగా, మరొకరు పరిణామాలను అంచనా వేసి అమలు చేశారు. ఈ చర్య అమెరికా మార్కెట్‌పై ఆధారపడకుండా భారత బలాన్ని చూపించింది. నెటిజన్లు ఈ సైలెంట్ రెస్పాన్స్‌ను సంబరాలతో అభినందిస్తున్నారు.

**కరీంనగర్, జనవరి23( వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికలపై సీరియస్ ఫోకస్ పెట్టింది అధికార హస్తం పార్టీ. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడమే టార్గెట్‌గా పావులు కదుపుతోంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎన్నికల బాధ్యులను ప్రకటించింది పార్టీ. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న 15 పార్లమెంట్ నియోజకవర్గాలకు 15 మంది మంత్రులను ఇంచార్జ్‌లను నియమించారు సీఎం రేవంత్. నియోజకవర్గాల వారీగా మంత్రులు సన్నాహక సమావేశాలు పెట్టాలని సూచించారు ముఖ్యమంత్రి.అయితే ఇంచార్జ్ మంత్రులకు అప్పుడే సెగ మొదలైంది. అధికార పార్టీ తరపున పోటీ కోసం తీవ్రస్థాయిలో పోటీ ఉందని మంత్రుల దృష్టికి వచ్చింది. కొత్త, పాత కాంగ్రెస్ నేతలు టిక్కెట్ల కోసం వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే గాంధీభవన్‌లో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం రసాభాసాగా మారింది. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వర్సెస్ మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మధ్య ఇప్పటికే ఉప్పు-నిప్పులా ఉన్న వ్యవహారం కాస్త..సన్నాహక సమావేశం సాక్షిగా మరోసారి దుమారం రేగింది.ఏకంగా సంజయ్ ఉన్న మీటింగ్‌కు తాను హాజరుకాబోనని సమావేశం నుంచి బయటికి వచ్చి రచ్చ చేశారు మాజీమంత్రి జీవన్‌రెడ్డి. ఈ పరిస్థితుల్లో అభ్యర్థుల ఎంపిక మంత్రులకు పెద్ద సవాల్‌గా మారింది. పోటీ చేయనున్న ప్రతి స్థానానికి ఆరుగురు పేర్లతో లిస్ట్ రెడీ చేయాలని మంత్రులను పీసీసీ చీఫ్, సీఎం ఆదేశించారు. అయితే ఒక్కో స్థానం నుంచి ఇరవై మందికిపైగా ఆశావహులు ఉండటంతో తలలు పట్టుకుంటున్నారు నేతలు.మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే వర్గం, ఎంపీ వర్గం, డీసీసీ అధ్యక్షుడి వర్గం, పీసీసీ వర్గం, ఇంచార్జ్ మంత్రి వర్గం, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి వర్గం అంటూ డజన్ల మంది ఆశావహులు టికెట్ రేసులో ఉన్నారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంది. జగిత్యాల, పటాన్ చెరు, గద్వాల్, బాన్సువాడ వంటి చోట్ల ఎవరికి టికెట్ రాకపోయినా మిగతా వర్గాల వాళ్లతో కలిసి..పార్టీ టికెట్ ఇచ్చిన వారికి వ్యతిరేకంగా పనిచేసేలా క్లాషెస్ ఉన్నాయట. దీంతో మంత్రులకు కొత్త భయం పట్టుకుందట.పంచాయతీ ఎన్నికల్లో తక్కువ స్థానాలు వచ్చిన చోట పార్టీ నేతల తప్పిదాలపై సీఎం రేవంత్ బాధ్యులపై సీరియస్ అయినట్లు సమాచారం. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి మిస్టేక్ జరిగినా తమపై ఎఫెక్ట్ పడుతుందని మంత్రులు ఆందోళన చెందుతున్నారట. గతంలో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు..లోకల్ పోరులో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఇద్దరు మంత్రులు మారెప్ప, మాగంటి బాబులు రాజీనామా చేశారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న మంత్రులకు ఈ ఎన్నికలు డూ ఆర్ డై అన్నట్లుగా మారాయట.పార్టీ ఇచ్చిన టార్గెట్ రీచ్ అయ్యేందుకు కష్టపడి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ, టికెట్ కోరుతున్న ఆశావహుల సంఖ్యను చూసి నేతలందరూ తలలు పట్టుకుంటున్నారట. ఒక్కో స్థానానికి డజను మంది నేతలు టికెట్ కోసం ట్రై చేస్తుండటం..మరోవైపు గ్రూప్ వార్ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక అతిపెద్ద సమస్యగా మారిందట. ఇక టికెట్ ఎంపిక కోసం కమిటీ వేస్తున్నామని, అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా కమిటీ చూసుకుంటుందని పీసీసీ చీఫ్ ప్రకటించారు. అయితే కొత్తగా ప్రకటించిన ఇంచార్జ్ మంత్రులు మాత్రం అభ్యర్థుల ఎంపిక తమతో కాదని చేతులెత్తేస్తున్నట్లు టాక్.మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని హస్తం నేతలు




భావిస్తున్నప్పటికీ ఆశావహుల పోటీ, గ్రూప్ తగాదాలు పార్టీకి నష్టంగా మారే ప్రమాదముందట. పంచాయతీ ఎన్నికల్లో రెబల్స్ వల్లే హస్తం పార్టీ అనుకున్న టార్గెట్ ను రీచ్ కాలేదంటున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లో వర్గపోరుకు చెక్ పెట్టి టికెట్ కేటాయింపులు ఎలా చేస్తుందో చూడాలి మరి

**సంజయ్ కే ప్రియారిటీ**

గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ మారారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అధికార పార్టీలో చేరిపోయారు. అప్పట్లో డాక్టర్ సంజయ్ చేరికను జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. తన ఇలాఖాలో ఎమ్మెల్యే సంజయ్‌ను ఎలా చేర్చుకుంటారంటూ పార్టీ పెద్దలను నిలదీశారు. ఒకనొక దశలో పార్టీనుంచి బయటకు వెళ్లిపోతానంటూ హైకమాండ్ పెద్దలకు వార్నింగ్ ఇచ్చారు. చివరకు పార్టీ నేతలు రంగంలోకి దిగి.. సర్ధిచెప్పడంతో వెనక్కి తగ్గారు. కానీ కొద్దిరోజులుగా మాత్రం ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. అందుకే మరోసారి డాక్టర్ సంజయ్‌ను జీవన్ రెడ్డి టార్గెట్ చేసినట్టు ప్రచారం సాగుతోంది.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల ఫైట్ ఇద్దరి మధ్య మంటలు రాజేస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనంటూ ప్రకటించుకున్న డాక్టర్ సంజయ్ కుమార్.. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ ఎలా ఇస్తారంటూ జీవన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీతో ఎమ్మెల్యే సంజయ్ కి సంబంధమే లేదని ఆయనే అంటున్నారు. కేవలం జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్నాను అని ఎమ్మెల్యే చెబుతున్నారు. అలాగే తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్టు అఫిడవిట్ కూడా సమర్పించారు. అలాంటప్పుడు ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎలా అవుతారంటూ ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలల్లో జోక్యాన్ని సహించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులకు బీఫామ్ ఇవ్వడానికి సంజయ్ ఎవరంటూ ప్రశ్నించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇక్కడితోనే ఈ వ్యవహారాన్ని జీవన్ రెడ్డి వదిలిపెట్టలేదు. అసలు జగిత్యాల మున్సిపల్ లో ఏం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. తాజాగా జగిత్యాలలోని బీట్ బజార్ లో ఉన్న వ్యవసాయ సమీకృత వెజ్- నాన్ వెజ్ మార్కెట్లో ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ నిల్వ ఉంచిన సిమెంట్, ఇసుకలను ఎలా నిల్వ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది సమీకృత మార్కెటా లేక ఒక కాంట్రాక్టర్ గోదామా అని మండిపడ్డారు. గతంలో కేటీఆర్ చేతులమీదుగా మార్కెట్ ను ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎమ్మెల్యే రాజ్యమే నడుస్తోంది. అప్పుడు ఆయన ఎమ్మెల్యే ఇప్పుడు కూడా ఆయనే ఎమ్మెల్యే.. అభివృద్ధి ప్రదాత చేస్తున్న అభివృద్ధి ఇది.. ఇదే నా అభివృద్ధి అని ప్రశ్నిస్తున్నారు.. అయితే జీవన్ రెడ్డి వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకే ఇబ్బందిగా మారుతోంది. ఆయన తీరు సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. సిట్టింగ్ ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టేలా కనిపిస్తోంది. దాంతో జీవన్ రెడ్డికి చెక్ పెట్టాలని ఎమ్మెల్యే సంజయ్ వర్గం కోరుతున్నట్టు తెలుస్తోంది. కానీ జీవన్ రెడ్డి మాత్రం.. తన తీరు మార్చుకోవడం లేదు. గతంలోనే మంత్రిగా, ఎంపీ, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అనేకమార్లు అవకాశం ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ జగిత్యాలలో ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ ఆయన ఓడారు. ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికలు జరిగితే.. నిజామాబాద్ ఎంపీగా అవకాశం కల్పించారు. అక్కడ ఓడిపోయారు. ఇప్పటికి డజన్‌కు పైగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు దక్కాయి. ఇన్ని అవకాశాలు ఎవరికి దక్కలేదు. అయినప్పటికీ.. కన్నతల్లి లాంటి సొంత పార్టీపై విషం చిమ్మితే ఎలా అని పార్టీ హైకమాండ్ సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. జగిత్యాల లీడర్ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. 75 ఏళ్ల వయసులో ఇంత చాదస్థం ఇంత చాదస్థం అవసరమా అని ప్రశ్నించినట్టు టాక్ వినిపిస్తోంది. మొత్తంమీద మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని లైట్ తీసుకోమంటూ పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. ఇకమీదట జీవన్ రెడ్డిని పూర్తిగా పక్కన పెట్టాలంటూ జగిత్యాల నేతలకు కూడా సూచించారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పలుమార్లు అవకాశాలు దక్కాయి.. భవిష్యత్తులో చాన్స్ ఇద్దామని పార్టీ పెద్దలు భావించారు. కానీ ఆ మాత్రం ఓపిక లేకపోతే ఎట్టా అని పార్టీ హైకమాండ్ ప్రశ్నించిందట. ఇయితే ఇన్నాళ్లు ఎమ్మెల్యే సంజయ్ ను విమర్శించొద్దని హెచ్చరించినా ఆయన మాత్రం తగ్గడం లేదు. దాంతో ఆయనకు చెక్ పెడితేనే జగిత్యాలలో కాంగ్రెస్ కు భవిష్యత్తు అని టీపీసీసీ వర్గాలు సైతం అభిప్రాయానికి వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి పెద్దాయన చాదస్థం వీడి.. పార్టీ లైన్‌లో పనిచేస్తారా.. లేక మారేది లేదు అన్నట్టుగా వ్యవహరిస్తారా అనేది తెలియాలంటే మాత్రం కొద్దిరోజులు ఆగాల్సిందే..

# రాజకీయ రంగుపులుముకున్న నైనీ కోల్ మైన్స్

**హైదరాబాద్ , జనవరి23( వెలుతురు):**
నైనీ కోల్ మైన్స్ టెండర్ల విషయంలో సింగరేణి కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ్టి నుంచి తీసుకోవాల్సిన బిడ్స్ ని రద్దు చేస్తునట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాలతో టెండర్లు రద్దు చేసినట్లు చెప్పింది. నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో మరోసారి చర్చిస్తామని ఆ తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి అధికారులు తెలియజేశారు.ఇటు నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో సింగరేణి పాలక మండలిని కేంద్ర బొగ్గు గనుల శాఖ ప్రశ్నించింది. సంస్థ విధించిన నిబంధనలపై పాలక మండలి ఎందుకు చర్చించలేదని అడిగింది. చర్చించి ఉంటే టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, టెండర్ వేయాలనుకున్న కంపెనీలకు ఎందుకు సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ అడిగింది. నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో చర్చించి మరోసారి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు సింగరేణి అధికారులు. కాగా.. బొగ్గు బ్లాక్ ల టెండర్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. నైనీ కోల్ మైన్స్ టెండర్స్ విషయంలో బీఆర్ఎస్, బీజేపీ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.తెలంగాణలో బొగ్గు గనుల టెండర్లపై రాజకీయ వివాదం చెలరేగింది. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్ ప్రభుత్వం రద్దు చేయడంతో ఒక్కసారిగా కోల్ వార్ మొదలైంది. నోటిఫికేషన్ రద్దుపై సీబీఐ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.




సీఎం రేవంత్ కి, బీజేపీకి చీకటి ఒప్పందం జరిగిందని.. అందుకే రద్దు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. సీఎం రేవంత్ బావమరిదికి లబ్ది చేకూర్చేందుకే సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన తెచ్చారని హరీశ్ రావు అంటున్నారు. బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే హరీశ్ రావుకి నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు.సింగరేణి చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. బొగ్గు గనుల కేటాయింపులపై బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఒడిశాలోని నైనీ బొగ్గు గనుల టెండర్లతో వివాదం మొదలైంది. రేవంత్ రెడ్డి బావమరిదికి లబ్ది కలిగించేందుకే తెలంగాణ ప్రభుత్వం టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. సైట్ విజిట్ సర్టిఫికెట్ అనే కొత్త విధానం తెచ్చి గ్లోబల్ టెండర్లలో పాల్గొంటున్న వారి వివరాలు తెలుసుకుని వారు టెండర్లలో పాల్గొనకుండా చేసి రేవంత్ రెడ్డి బావమరిదికి టెండర్లు దక్కేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఆరోపించింది. అందులో భాగంగానే నైనీ బొగ్గు గనుల కేటాయింపు టెండర్లను భట్టి విక్రమార్క రద్దు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.నైనీ బొగ్గు గనుల టెండర్ల రద్దుతో పాటు ఇతర బొగ్గు గనుల కేటాయింపులపై సీబీఐ విచారణకు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ బావమరిది టెండర్ల విషయాన్ని బయటపెట్టినందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంపై మరో అప్డేట్..

**- రూల్స్‌లో మార్పులు చేసిన ప్రభుత్వం.. ఇకపై మహిళలు..**

**హైదరాబాద్, జనవరి23( వెలుతురు):**
మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఇక నుంచి మహిళలు జీరో టికెట్ పొందేందుకు ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డులు లాంటి ప్రభుత్వ గుర్తింపు ధృవీకరణ పత్రాలను చూపించాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు మహిళల ఆధార్ కార్డులను చెక్ చేసి కండక్టర్లు జీరో టికెట్ జారీ చేస్తున్నారు. అయితే ఆధార్ కార్డుల్లో పాత ఫొటోలు ఉండటంతో మహిళలను గుర్తించడం కండక్టర్లకు కష్టతరంగా మారింది. దీంతో కండక్టర్లు, మహిళల మధ్య వాగ్వాదాలు జరుగుతున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. దీనికి చెక్ పెట్టి మహిళలు సులభతరంగా బస్సుల్లో ప్రయాణించేందుకు కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం మహిళలకు ప్రత్యేక ఐడీ కార్డులను ఇవ్వనుంది.త్వరలో రాష్ట్రంలోని మహిళలందరికీ మహాలక్ష్మి ఐడీ కార్డ్‌లను పంపిణీ చేయనుంది.

మహిళలు బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం పొందేందుకు ఇవి ఒక ఐడీ కార్డులా ఉపయోగపడతాయి. ఈ కార్డులపై మహిళ ఫొటోతో పాటు పేరు, గ్రామం, మండలం, జిల్లా వంటి అడ్రస్ వివరాలు పొందుపర్చి ఉంటాయి. అలాగే ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు అత్యాధునిక చిప్ ఉంటుంది. కండక్టర్ల వద్ద ఉండే మెషిన్‌తో స్మార్ట్ కార్డులపై ఉండే చిప్‌ను స్కాన్ చేయగానే ప్రయాణ వివరాలు నమోదవుతాయి. దీని వల్ల మహిళలు ఆధార్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. తమ దగ్గర ఆధార్ కార్డును క్యారీ చేయాల్సిన పని ఉండదు. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా సులువుగా మహిళలు ప్రయాణం చేయవచ్చు.ప్రతీ ఒక్క వ్యక్తికి ఆధార్ ప్రత్యేక నెంబర్ ఉన్నట్లుగానే.. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రతీ మహిళకు ఒక 16 అంకెల విశిష్ట నెంబర్‌ను కేటాయిస్తారు. కార్డు ముందు భాగంలో మహిళ ఫొటో, అడ్రస్ వివరాలు ఉంటాయి. ఈ స్మార్ట్ కార్డుల తయారీ ఇప్పటికే ప్రారంభమవ్వగా.. త్వరలో ముద్రణ పూర్తి కానుంది. కార్డుల తయారీ కోసం రూ.75 కోట్ల నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలోని 1.5 కోట్ల మంది మహిళలకు కార్డులు అందించనున్నారు. తొలుత 5 లక్షల కార్డులను పైలట్ ప్రాజెక్ట్ కింద జారీ చేయనుండగా.. ఆ తర్వాత మిగతా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అందరి వివరాలు గతంలో సేకరించింది. ఈ వివరాల ఆధారంగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు లబ్దిదారులను ఎంపిక చేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో

థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం




## ఓటిటిలో మోగ్లీ సినిమా... మూడు భాషల్లో స్ట్రీమింగ్ ఎక్కడంటే?

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 23 :** ప్రముఖ యాంకర్ సుమ కొడుకు, టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ కనకాల రీసెంట్ లవ్ ఎంటర్టైనర్ 'మోగ్లీ' ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తోంది. గతేడాది డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మిక్స్?డ్ టాక్ సొంతం చేసుకుని... నెల రోజుల్లోపే ఓటీటీలోకి వచ్చేసింది.'మోగ్లీ' ఇప్పటివరకూ ఈటీవీ విన్, అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీల్లో అందుబాటులో ఉండగా తాజాగా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం భాషల్లోనూ అందుబాటులోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్?లో మొత్తం 4 భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. మూవీలో రోషన్ సరసన సాక్షి మడోల్కర్ హీరోయిన్?గా నటించారు. బండి సరోజ్ కుమార్ విలన్ రోల్ చేశారు. హర్ష చెముడు, అవసరాల శ్రీనివాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సుహాస్, రియా సుమన్ అతిథి పాత్రల్లో మెరవగా... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. కాలభైరవ మ్యూజిక్ అందించారు. ఇప్పటివరకూ తెలుగులో మాత్రమే స్ట్రీమింగ్ అయిన మూవీ ఇప్పుడు మరో 3 భాషల్లో అందుబాటులోకి రావడంతో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాల్సి ఉంది.





## పోటాపోటీగా మళయాళం హీరోల దూకుడు

**- పాదయాత్ర మూవీని ప్రారంభించిన ముమ్ముట్టి**

**- ఎల్ 366 వర్కింగ్ టైటిల్ మూవీలో మోహన్ లాల్**

మలయాళ హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. గత డిసెంబరు ఆఖరిలో వేర్వేరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు.. అప్పుడే కొత్త సినిమాలు షురూ చేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్స్ శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పాదయాత్ర' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అదూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'అనంతరం', 'మథిలుకళ్', 'విధేయన్' సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో 'మథిలుకళ్'కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో 'విధేయన్'ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో 'యాత్ర', 'యాత్ర 2'లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. మరి, పాదయాత్రకు వాటితో సంబంధం ఉందా? కొత్త కథాంశమా?.. తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. గతేడాది..'డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్', 'బజూక', 'కలాంకావల్' తో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన 'కలాంకావల్' ప్రస్తుతం ఓటీటీ 'సోనీలివ్' వేదికగా ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తోంది. మోహన్‌లాల్- తరుణ్‌మూర్తి కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన 'తుడరుమ్' బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ వర్కింగ్ టైటిల్: ఎల్366 షూటింగ్‌లో మోహన్‌లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను మోహన్‌లాల్ షేర్ చేశారు (ఒ366). 2025లో 'తుడరుమ్'తోపాటు 'ఎల్2: ఎంపురాన్', 'కన్నప్ప' (అతిథి పాత్ర), 'హృదయపూర్వం', 'వృషభ'లో కనిపించిన మోహన్‌లాల్.. 'దృశ్యం 3', 'పేట్రియాట్'లో నటిస్తున్నారు.




## శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.




## సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్



కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

## మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తికేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టంప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్స్ట్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్స్ట్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్దలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరొక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.

## మబందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి



మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

**- ఒక్కరోజులోనే ఐదువేలు పెరిగిన రేటు**



**న్యూఢిల్లీ, జనవరి23( వెలుతురు):**
తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# అమెరికా మరో సంచలన నిర్ణయం

**- డబ్ల్యూహెచ్‌వోనుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన**




**వాషింగ్టన్, జనవరి23( వెలుతురు):**
అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది.రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

# అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారుల అతి

**- ఐదేళ్ల చిన్నారిని అదుపులోకి తీసుకుని తరలింపు**




**వాషింగ్టన్, జనవరి23( వెలుతురు):**
మిన్నెసోటాలో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఐదేళ్ల చిన్నారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రీ-స్కూల్ నుండి ఇంటికి వెళుతున్న బాలుడిని అతని తండ్రితో పాటు ఫెడరల్ ఏజెంట్లు అదుపులోకి తీసుకుని టెక్సాస్‌లోని నిర్బంధ కేంద్రానికి తరలించినట్లు పాఠశాల యాజమాన్యం, న్యాయవాది తెలిపారు. ఈ బాలుడు ఇటీవల మిన్నియాపాలిస్ శివారు ప్రాంతం నుండి ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్న నాలుగవ చిన్నారి కావడం గమనార్హం. ఄాలుడి పేరు లియామ్ కొనేజో రామోస్ అని, మంగళవారం మధ్యాహ్నం కారు నుండి ఫెడరల్ ఏజెంట్లు చిన్నారిని తీసుకువెళ్లారని కొలంబియా హైట్స్ పబ్లిక్ స్కూల్స్ సూపరింటెండెంట్ జెనా స్టెన్విక్ మీడియాకి తెలిపారు. వలసదారులపై చర్యల కోసం చిన్నారులను ఎరగా వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో బాలుని కుటుంబం అమెరికాకు వలస వచ్చిందని, బహిష్కరణకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదని తెలిపారు. ఐదేళ్ల పిల్లాడిని ఎందుకు అదుపులోకి తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు. బాలుడిని హింసాత్మకంగా నేరస్థుడిగా చేర్చనున్నారా అని అధికారులను నిలదీశారు. ఄన్నారిని లక్ష్యంగా చేసుకోలేదని ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది. పిల్లవాడి తండ్రి ఆడ్రియన్ అలెగ్జాండర్ కోనెజో అరియాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ గురువారం మిన్నియాపాలిస్ నేతలతో మాట్లాడినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. భయంకరమైన కథ విన్నానని, ఆ బాలుడిని అరెస్ట్ చేయకుండా నిర్బంధించారని తరువాత తెలుసుకున్నానని చెప్పారని అన్నారు. మిన్నెసోటా సమాఖ్య వలసదాడులకు ప్రధాన కేంద్రంగా నిలిచింది. గత ఆరువారాల్లోఈ ప్రాంతం నుండి సుసమారు 3,000మందిని యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**- ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం**

**- వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల**

**ఒంగోలు, జనవరి23( వెలుతురు):**
నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు,




3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

# సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**- బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు**

**- ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు**

**నిర్మల్, జనవరి23( వెలుతురు):**
దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ



జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

# ఇక పెళ్లిళ్లే.. పెళ్లిళ్లు..

**హైదరాబాద్, జనవరి23( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో జరగాల్సిన అనేక వివాహ వేడుకలు, శుభకార్యాలు, ఫంక్షన్‌లకు మూఢం కారణంగా బ్రేక్ పడింది. అయితే, ఇప్పుడు మళ్లీ శుభగడియలు తరుముకొస్తున్నాయి. దాదాపు మూడు నెలల విరామం తరువాత తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెండ్లిళ్ల బాజాలు మోగబోతున్నాయి.నవంబర్ నెల నుంచి మూఢాల కారణంగా శుభ ముహూర్తాలు లేకుండా పోయాయి. శుక్ర మౌఢ్యమి ఈనెల 17న ముగియడంతో తెలుగు రాష్ట్రాల్లో మూడు నెలల తరువాత పెళ్లిళ్లు, రిసెప్షన్లతో కల్యాణ మండపాలు మళ్లీ కళకళలాడనున్నాయి.మన పంచాగాల ప్రకారం.. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి శుభముహూర్తాలు ప్రారంభం అవుతున్నాయి. 19, 20, 21, 24, 25, 26తేదీలు వివాహాలకు అనుకూలంగా ఉన్నాయి. 19, 20, 21 తేదీల్లో గృహ ప్రవేశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి.ఫిబ్రవరి 21వ తేదీన ఎక్కువ పెళ్లిళ్లు జరగనున్నాయి. ఆ రోజు పంచమి మరీ మంచి ముహూర్తం కావడం, అలాగే వీకెండ్ కావడం కారణంగా భారీ సంఖ్యలో వివాహాలకు ముహూర్తాలను నిర్ణయించుకున్నట్లు పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నెల తరువాత మార్చి, ఏప్రిల్, మే, జూన్, జులై వరకు అన్నీ మంచి రోజులే ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు.మార్చి నెలలో 4, 5, 6, 7, 8, 11, 12, 13, 14, 20, 21, 25, 29 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. అదేవిధంగా ఏప్రిల్ నెలలో 1 నుంచి 8వ తేదీ వరకు.. ఆ తరువాత 10, 11, 12, 21, 25, 26, 28, 29, 30 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. మే నెలలో 1, 3, 5, 6, 7, 8,



9, 10, 12, 13 తేదీల్లో.. జూన్ నెలలో 19, 20, 21, 24, 25, 26, 27, 28 తేదీల్లో, జులై నెలలో 1, 2, 3, 5, 8, 9 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నట్లు చెబుతున్నారు.ఫిబ్రవరి నెల నుంచి మార్చి, ఏప్రిల్, మే, జూన్ , జులై నెలల్లో కూడా వరుసగా శుభ ఘడియలు ఉండటంతో పురోహితులు, వెడ్డింగ్ ప్లానర్లు, క్యాటరర్ల డైరీలు పూర్తిగా నిండిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న పరిస్థితి నెలకొంది. ఫంక్షన్ హాళ్లు, పురోహితులు, క్యాటరింగ్ సర్వీసుల రేట్లు ఆకాశాన్నంటడంతో వధూవరుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదికి ప్రస్తుత ఏడాదికి ధరలు విపరీతంగా పెరిగాయి. పురోహితుల దగ్గర నుంచి క్యాటరింగ్ వాళ్లు, డెకరేషన్స్, పెండ్లి సామాగ్రి, కూరగాయలు, మాంసం ధరలు భారీగా పెరిగాయి.ఇక ప్రధానమైన మ్యారేజ్ ఫంక్షన్ హాల్స్ ధరలు భగ్గుమంటున్నాయి. చిన్నచిన్న ఫంక్షన్ హాళ్లు సైతం లక్షల్లో చెల్లించాల్సిందే.. ఇక పెద్ద ఫంక్షన్ హాల్స్ అయితే.. రూ. 10లక్షల నుంచి రూ. 13లక్షలకు తక్కువకు రానిపరిస్థితి.పెళ్లిళ్లు, గృహప్రవేశాలతో పాటు ఇతర శుభకార్యాలకు ముహూర్తాలు వచ్చేస్తున్నాయి. ఈ క్రమంలో శుభకార్యాలకు సిద్ధమయ్యే పేద, మధ్యతరగతి కుటుంబాలు పెరిగిన ధరలతో ఆందోళన చెందుతున్నారు.

# బాధితుల వద్దకే పోలీసులు

## - స్పాట్‌లోనే ఎఫ్ఐఆర్

**హైదరాబాద్, జనవరి23( వెలుతురు):**
మేడ్చల్ జిల్లాలోని దుండిగల్ పోలీసులు సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే మొట్టమొదటిసారిగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రికార్డు సృష్టించారు. సాధారణంగా ఏదైనా నేరం జరిగితే బాధితులే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది, కానీ దుండిగల్ పోలీసులు ఈ విధానానికి స్వస్తి పలికి బాధితుల ముంగిటకే సేవలను తీసుకొచ్చారు.దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిళ్ళపూర్, గ్రీన్ వుడ్స్ విల్లాలో



నివాసముండే తుమ్మలపల్లి నాగేందర్ కృష్ణ చైతన్య తన కుటుంబంతో కలిసి సంక్రాంతి పండుగ కోసం విజయవాడ వెళ్లారు. జనవరి 20న తిరిగి వచ్చి చూడగా, ఇంటి వెనుక తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా లాకర్ తెరిచి ఉంది. అందులోని రెండు కేజీల వెండి, 10 గ్రాముల బంగారం, రూ. 5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితులు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ డీఐ ఎం. బాల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చే అవసరం లేకుండా, వారి ఇంటి వద్దే ఫిర్యాదును స్వీకరించారు. అనంతరం అక్కడికక్కడే ఆన్‌లైన్ ద్వారా కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందజేశారు. పోలీసుల ఈ వేగవంతమైన స్పందన చూసి బాధితులతో పాటు స్థానికులు కూడా ఆశ్చర్యపోయారు.తమ విలువైన సొత్తు పోయిందన్న బాధలో ఉన్నప్పటికీ, పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల బాధితుడు నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసే క్రమంలో సైబరాబాద్ కమిషనరేట్ చేపట్టిన ఈ సరికొత్త విధానంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ చర్య వల్ల బాధితులకు పోలీసులపై నమ్మకం పెరగడమే కాకుండా, దర్యాప్తు ప్రక్రియ కూడా వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# విజయ్ కు మరో షాక్..



**చెన్నై, జనవరి23( వెలుతురు):**
జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు) ఇబ్బందులు ఇప్పట్లో తీరేలా లేవు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే, సెన్సార్ సమస్య ల కారణంగా ఈ మూవీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికీ ఈ మూవీ నిర్మాతలు కోర్టు చుట్టూనే తిరుగుతున్నారు. దీంతో జన నాయగన్ సినిమా విడుదలయితే చాలు అనే స్థితిలో అభిమానులు ఉన్నారు. ఇప్పుడు ఒటి ప్లాట్‌ఫామ్ నుంచి ఈ సినిమా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో చిత్ర బృందం ఆందోళనలు మరింత పెరిగాయి. 'జన నాయగన్' దళపతి విజయ్ కెరీర్‌లో చివరి సినిమా. దీని తర్వాత ఆయన పూర్తిగా రాజకీయాలకే పరిమిత కానున్నారు. ఇందుకోసం ఇప్పటికే రాజకీయ పార్టీ ప్రారంభించి ఎన్నికల ర్యాలీలు నిర్వహిస్తున్నారు విజయ్.ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో 'జన నాయగన్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సినిమా అసలు విడుదల తేదీ జనవరి 9. దీని ప్రకారం, అమెజాన్ ఒటి విడుదల తేదీని నిర్ణయించింది. అయితే, ఈ సినిమా ఇంకా థియేటర్లలో విడుదల కాలేదు. దీని కారణంగా, ఒటి కంపెనీ నుంచి నిర్మాతలపై ఒత్తిడి పెరుగుతుందని సమాచారం. ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద నిర్మాతల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమా?, లేదా అగ్రిమెంట్ మొత్తాన్ని తగ్గించుకోవడమా ?అన్న ప్లాన్ లో అమెజాన్ ప్రైమ్ ఓటీటీ సంస్థ ఉన్నట్లు సమాచారం.జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ మంజూరు చేయకపోవడంపై ఆ బృందం కోర్టును ఆశ్రయించింది. అక్కడ కూడా ఆ బృందం ఎదురుదెబ్బలు ఎదుర్కొంటోంది. మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తేదీలు త్వరలో ఖరారుకానున్నాయి. దీంతో ఈ చిత్రం విడుదలకు మరిన్ని ఆటంకాలు ఎదురవుతాయి. దీంతో నిర్మాతలను మరింత ఆందోళనకు గురవుతున్నారు

# మదర్ డెయిరీ ఛైర్మన్ రాజీనామా

**నల్లగొండ, జనవరి23( వెలుతురు):**
నార్ముల్ మదర్ డెయిరీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మందడి ప్రభాకర్ రెడ్డి రెండు వారాలు తిరగకముందే తన పదవికి రాజీనామా చేశారు. నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్ముల్ మదర్ డెయిరీకి ఛైర్మన్ గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభాకర్ రెడ్డి ఆ బాధ్యతలు చేపట్టారు. పాడి రైతుల పెండింగ్ బిల్లుల విషయంలో విభేదాల కారణంగానే ప్రభాకర్ రెడ్డి.. ఛైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. దీంతో తదుపరి ఛైర్మన్ ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com